30-3Pg1exHMNWJQE.qxd:30-3Pg1exHMNWJQE.qxd 30/03/26 12:15 AM Page 1


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అనంతపురం

epaper.vaartha.com WWW.VAARTHA.COM : fb.com/vaartha Digital

Published from Anantapur, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-3-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 58 పేజీలు: 08+4 వెల: 6.50




ఆదివారం టిడిపి ఆవిర్భావ సభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు

# అమరావతి నిర్మాణం రెండేళ్లలో పూర్తి

## • ప్రధానిచేత 2028 ఆగస్టులో ప్రారంభింపచేస్తాం

### క్రమశిక్షణ ఉంటేనే పార్టీలో స్థానం • దేవతల నగరం రాక్షసులకు ఇష్టంలేదు..

### ఏ ఎన్నికలొచ్చినా గెలుపు టిడిపిదే: పార్టీ 44వ ఆవిర్భావ సభలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత దేశం మెచ్చే నగరంగా అమరావతి ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందులో అనుమానమే లేదని. గ్రీన్ ఎనర్జీ హబ్‌గా రాయలసీమను అభివృద్ధి చేస్తామన్నారు. డ్రోన్లు, టెక్నాలజీ ఉపయోగించి మనం ముందుకు పోతాం. కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఒకప్పుడు ఎన్టీఆర్ ఒక రైతు ఇప్పుడు ఎన్టీఆర్ ఒక చరిత్ర. ఎవరు బాగా పనిచేస్తే వాళ్లే ప్రజాప్రతినిథులు అన్నారు. ఆడబిడ్డలకు 33శాతం రిజర్వేషన్లు వస్తున్నాయి అన్నారు. కార్యకర్తలను పట్టించుకోని వాళ్లు, ఇబ్బంది పెట్టే నాయకులు పార్టీకి అవసరం లేదని తెలుగుదేశం అధినేత, సీఎం చంద్రబాబు తేల్చిచెప్పారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కష్టపడిన వాళ్లను కాపాడుకుంటూ పని చేసిన వాళ్లను గుర్తించి పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. ఈ సారి 50 శాతం సీట్లు పెరగడంతో పాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తున్నందున రాజకీయ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుందని ఉద్ఘాటించారు. ఏ స్థాయి ఎన్నికయిన అందులో టీడీపీ పోటీ చేస్తే గెలిచి తీరాలన్నారు. అమరావతి దేవతల రాజధాని కాబట్టి కొందరు రాక్షసులకు ఇష్టం లేదని జగన్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. కార్యకర్తలను >>2

కూటమి ఐక్యతే రాష్ట్రానికి శ్రీరామరక్ష: డి.సిఎం పవన్ -2- రికార్డులు సృష్టించాలంటే టిడిపితోనే: మంత్రి లోకేష్

# పలువురు ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ, మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని పలువురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ కలెక్టర్ షణ్మోహన్‌ను ఏపీఈడీబీ సీఈవోగా బదిలీ చేసింది. ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను ఏపీఐఐసీ ఎండీగా, సాయికాంత్ వర్మను గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, అభిషిక్త్ కిశోర్‌ను విశాఖ జిల్లా కలెక్టర్‌గా, హరేంద్రప్రసాద్‌ను కాకినాడ జిల్లా కలెక్టర్‌గా, టి. నిశాంతిని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా, తమిమిన్ అన్సారియాను పాఠశాల విద్య డైరెక్టర్‌గా, కోనసీమ జిల్లా కలెక్టర్ బదిలీ కావడంతో, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆ జిల్లా జాయింట్ కలెక్టరే.. కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలను నిర్వహిస్తారని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.

## ఏప్రిల్ 5 నుండి 'సూర్యఘర్ ఉత్సవ్'

2వ

### విమానసర్వీసుల్లో వచ్చేనెల 20 నుంచి 60 శాతం సీట్లపై అదనపు ఛార్జీలు రద్దు







30-3Pg2exHMNWJQE F.qxd:30-3Pg2exHMNWJQE F.qxd 30/03/26 12:19 AM Page 1



### టిడిపి సీనియర్ కార్యకర్తలకు

## చంద్రబాబు, లోకేష్ ఆత్మీయ విందు



**విజయవాడ, మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉండవల్లిలోని నివాసంలో పార్టీ సీనియర్ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆత్మీయ విందు ఇచ్చారు. పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందించిన కార్యకర్తలను విందుకు ఆహ్వానించారు. విందుకు హాజరైన కార్యకర్తల ఆరోగ్య, కుటుంబ పరిస్థితులను సీఎం చంద్రబాబు, లోకేశ్ అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల పోరాటాలు, త్యాగాలు మర్చిపోలేమని స్పష్టంచేశారు. కుటుంబ సభ్యులుగా భావించి ఇంటికి ఆహ్వానించి విందు ఇవ్వడం జీవితంలో మర్చిపోలేమని కార్యకర్తలు తెలిపారు. అనంతరం కార్యకర్తలకు బట్టలు పెట్టి శాలువాతో చంద్రబాబు, లోకేశ్‌లు సత్కరించారు.

### ఇరాన్ ఆయుపట్టు



## ఖర్గ్ ద్వీపం అమెరికా స్వాధీనం

### యుఎస్ నిఘావిమానం ధ్వంసం చేసిన ఇరాన్
### వార్ మరింత ఉధృతం

**టెహ్రాన్, వాషింగ్టన్, మార్చి 29:** పశ్చిమాసియాలో ఇరాన్‌పై ఒదేశం ఇప్పటికీ ఉధృత దాడులుచేస్తుంటే మరోవైపు అగ్రరాజ్యం దాడులకు బ్రేక్ ఇచ్చినట్లుప్రకటించే ఇరాన్ కీలక స్థావరాలను ఆక్రమిస్తోంది. నెలరోజులు దాటిన మధ్యప్రాచ్య యుద్ధంలో ఇరాన్‌కు అపారమైన నష్టం వాటిల్లినప్పటికీ అమెరికా సైనికస్థావరాలు, వైమానిక స్థావరాలు లక్ష్యంగా దాడులుచేస్తున్న ఇరాన్ అకస్మాత్తుగా అమెరికా అవాక్స్ విమానాన్ని ధ్వంసంచేయడంతో ఒక్కసారిగా అగ్రరాజ్యం ఖంగుతిన్నది. ఈ-3 సెంట్రీ అవాక్స్ విమానం కదనరంగంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తుంది. 250 మైళ్లపరిధిలో గగనతలంలో ఏంజరిగినా ఈ విమానం గుర్తిస్తుంది. ఇపుడు ఈ విమానాన్ని ధ్వంసంచేయడంతో అమెరికాకు సుమారు ఆరువేల కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా ఇదిలా ఉంటే ఇరాన్‌పై భూతలదాడులకోసం 3500 మంది మెరైన్లను సెంట్రల్ కమాండ్ పరిధిలోకి తెచ్చారు. ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ద్వీపాన్ని ఈ మెరైన్‌ల సాయంతోనే స్వాధీనంచేసుకున్నట్లు అమెరికా చెపుతోంది. ఇదిలా ఉంటే అమెరికాతో చర్చలకు సిద్ధమేనని అయితే ఐదు షరతులు అంగీకరించాల్సిందేనని ఇరాన్ చెపుతోంది. జరిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని, హర్ముజ్‌జలసంధిపై ఎలాంటి జోక్యం ఉండకూడదని, గల్ఫ్‌దేశాల్లోని స్థావరాలన్నింటినీ ఎత్తివేయాలని, అలాగే భవిష్యత్తులో ఎలాంటి దాడులు ఉండవన్న హామీలతోనే తాము అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో చర్చలకు సిద్ధం అవుతామని ఇరాన్ ప్రకటించినా అమెరికా వైపునుంచి మాత్రం ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఖతార్, ఒమన్, స్విట్జర్లాండ్ వంటి దేశాలు ఈ చర్చల్లో మధ్యవర్తిత్వం వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో షరతులు లేని చర్చలకు మాత్రమే సిద్ధమని అమెరికా ప్రకటించిన నేపథ్యంలో తాజా పరిణామాలపై ఆసక్తి నెలకొంది. కాల్పుల విరమణ వంటి కొన్ని అంశాలపై సానుకూలంగా స్పందించినా నష్టపరిహారం వంటి డిమాండ్‌కు అమెరికా అంగీకరించడం కష్టమనే అంచనాలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇపుడు యుద్ధంలోకి ఇరాన్‌కు మద్దతుగా యెమెన్‌లోని హౌతీలు యుద్ధంలోకి ప్రవేశించారు. దక్షిణ ఇజ్రాయెల్‌పై తొలిసారిగా బాలిస్టిక్ క్షిపణిదాడిచేసారు. మావేళ్లు ట్రిగ్గర్‌మీదే ఉన్నాయని, రెడ్‌లైన్ దాటితే యుద్ధం తప్పదని సైనిక బ్రిగేడియర్ జనరల్ యాహ్యాసారీ హెచ్చరించారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని సున్నితమైన సైనిక స్థావరాలే టార్గెట్‌గా వీటిని ప్రయోగించారు. అయితే ఐడిఎఫ్ తన రక్షణ వ్యవస్థతో అడ్డుకుంది. దక్షిణ ఆక్రమిత పాలస్తీనాలోని సున్నితంగా ఉన్న ఇజ్రాయెల్ సైనిక స్థావరాలే లక్ష్యంగా హౌతీలు ముమ్మరదాడులుచేసాయి.

## ఏప్రిల్ 5 నుండి 'సూర్యఘర్ ఉత్సవ్'

- రూఫ్ టాప్ సోలార్‌కు ప్రోత్సాహం
- వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్



**తిరుపతి, మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్పీడిసిఎల్ సంస్థ పరిధిలో రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను విరివిగా అమర్చేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో రూఫ్ టాప్ సోలార్, వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరు అంశాలపై ఆయన సంస్థ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ సంస్థ పరిధిలో ఎస్సీ, ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్తును ప్రోత్సహించేందు వీలుగా వినియోగదారుల్లో అవగాహనను మరింత పెంపొందించాలని సూచించారు. ఈ యేడాది జగ్జీవన్ రామ్ జయంతి రోజైన ఏప్రిల్ 5 నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14వతేదీ వరకు ఎపిఎస్పిడిసిఎల్ ఆధ్వర్యంలో నిర్వహించే సూర్యఘర్ ఉత్సవ్ కార్యక్రమం ద్వారా రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సూచించారు. రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు కోసం ఇప్పటికే ఎంపికైన గుత్తేదారులతో సమన్వయం చేసుకుంటా పనుల్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సోలార్ సిస్టమ్స్ ఏర్పాటుకు అవసరమైన సామాగ్రిని కూడా సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**వ్యవసాయ విద్యుత్ మంజూరులో జాప్యం వద్దు..**

సంస్థ పరిధిలో రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులను త్వరితగతిన మంజూరు చేయాలని సిఎండి శివశంకర్ లోతేటి ఆదేశించారు. సర్వీసులను మంజూరు చేయడంలో జాప్యం వహించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంస్థ పరిధిలోని ప్రతి అసిస్టెంట్ ఇంజనీర్ తమ పరిధిలో వ్యవసాయ విద్యుత్ సర్వీసు కోసం దరఖాస్తు చేసుకున్న రైతులతో స్వయంగా మాట్లాడి, సీనియారిటీతో పాటు సర్వీసు మంజూరు అంశంపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసు కోసం అందిన దరఖాస్తుల సీనియారిటీ లిస్టును ఆయా సెక్షన్ల నోటీసు బోర్డులో ప్రదర్శించాలని ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు సంబంధించి మెటీరియల్ ను డ్రా చేసి, పనులను సకాలంలో పూర్తి చేయని శ్రీసత్యసాయి సర్కిల్లోని మడకశిర (64 సర్వీసులు), అగళి (61), అమరాపురం (46), గుడిబండ (41), రొళ్ళ (37 సర్వీసులు) సెక్షన్ల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల పనితీరుపై మండిపడ్డారు. విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఒకే అంశంపై వినియోగదారుల నుంచి పలుమార్లు అభ్యర్ధనలు నమోదైతే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడ బోమని తెలిపారు.

**ఇద్దరిపై క్రమశిక్షణాచర్యలు**

అనంతపురం సర్కిల్‌లో నిబంధనలను పాటించకుండా వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేసిన అంశంపై డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసులు నాయుడుకు షోకాజ్ నోటీసు ను జారీ చేశారు. అలాగే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. బాలచంద్రను విధుల నుంచి సస్పెండ్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (టెక్నికల్‌హెచ్ ఆర్డి) కె. గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, కె. ఆదిశేషయ్య, ఎం.ఉమాపతి, సిహెచ్ రామచంద్ర రావు, జనరల్ మేనేజర్లు జి.చక్రపాణి, వి.విజయన్, 9 సర్కిళ్ళ సూపరింటెం డింగ్ ఇంజనీర్లు రమణ, ఇస్మాయిల్ అహ్మద్, శేషాద్రి శేఖర్, రాఘవేంద్రం, మోసెస్, సోమశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు, ప్రదీప్ కుమార్, సుధాక ర్లతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## కూటమి ఐక్యతే రాష్ట్రానికి శ్రీరామరక్ష

- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్
- ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీకార్యకర్తలకు డి.సిఎం శుభాకాంక్షలు



**విజయవాడ మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధికి కూటమి ఐక్యతే అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆపార్టీ నేతలు, కార్యకర్తలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. విశ్వవిఖ్యాత నందమూరి తారక రామారావు తెలుగు జాతి ఆత్మగౌరవం అనే మహోన్నత ఆశయంతో స్థాపించిన ఈ పార్టీ, ఉమ్మడి రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక అద్భుత అధ్యాయాన్ని లిఖించిందని ఆయన స్మరించుకున్నారు. నాలుగు పదుల కాలంగా ప్రజాక్షేత్రంలో అజేయంగా నిలవడంలో టీడీపీ చూపిన పోరాట పటిమ సామాన్యమైనది కాదని పవన్ అభిప్రాయపడ్డారు. పార్టీ ప్రయాణంలో ఎదురైన ఎన్నో కఠిన సవాళ్లను, సంక్షోభాలను చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో సమర్థవంతంగా అధిగమించాలని పవన్ కొనియాడారు. క్లిష్ట సమాయాల్లో ఆయన ప్రదర్శించిన నాయకత్వ లక్షణాలు కార్యకర్తల్లో కొండంత ధైర్యాన్ని నింపాయని పేర్కొన్నారు. కేవలం రాజకీయాలే కాకుండా, రాష్ట్ర పురోగతిని, ప్రజల బాగును కాంక్షిస్తూ చంద్రబాబు పార్టీని నడిపించిన తీరు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధి పథంలోనూ, ప్రజల పక్షాన నిలబడి పోరాడటంలోనూ చంద్రబాబు తనదైన ముద్ర వేశారని పవన్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు, అభివృద్ధి కేవలం కూటమి ఐక్యతతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఇదే స్నేహాన్ని సమన్వయాన్ని భవిష్యత్తులోనూ మరింత బలోపేతం చేసుకుంటూ రాష్ట్ర శ్రేయస్సు కోసం కలిసి అడుగులు వేద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## వచ్చేనెల 20 నుంచి 60 శాతం సీట్లపై అదనపు ఛార్జీలు రద్దు...

**విమానసర్వీసులపై డిజిసిఏ ఉత్తర్వులు జారీ**

**న్యూఢిల్లీ, మార్చి 29:** ఇకనుంచి అన్ని విమానసర్వీసుల్లో 60శాతం సీట్లపై ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని పౌరవిమానయాన పర్యవేక్షక సంస్థ డిజిసిఎ అన్ని విమాన సంస్థలకు కీలక ఉత్తర్వులు జారీచేసింది. వచ్చేనెల 20వ తేదీనుంచి ఈ అదనపు ఛార్జీల రద్దు అమలులోకి వస్తుందని కూడా సూచించింది. డిజిసిఎ జారీచేసిన సర్క్యులర్ జారీచేసిన 30 రోజులనుంచి ఈ నిబంధనలు అమలవుతాయి. ఆవిధంగాచూస్తే వచ్చే ఏప్రిల్ 20వ తేదీనుంచి ప్రయాణీకులకు అదనపు ఛార్జీలభారం తప్పుతుంది. విమానాల్లో విండోసీటు, పక్కన ఉండే సీట్లు కాస్త ఎక్కువ సౌకర్యంగా ఉండటంతో ఆసీట్లకు డిమాండ్ ఎక్కువ ఉంటుంది. విమాన సంస్థలు వీటికి ఎక్కువ ఛార్జీలు వసూలుచేస్తారు.

### పదో తరగతి పరీక్షల వాల్యుయేషన్
## ఫలితాల వెల్లడి షెడ్యూల్ ఖరారు

**విజయవాడ, మార్చి29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పదో తరగతి పరీక్షలు చివరి దశకు వచ్చాయి. ఈ నెల 16న ప్రారంభమైన పరీక్షలు వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీతో ముగియనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. పరీక్షలు పూర్తయిన వెంటనే జవాబు పత్రాల మూల్యాకనం ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఏప్రిల్ 4వ తేదీ నుంచి పది రోజుల పాటు ఏప్రిల్ 13 వరకు మూల్యాంకనం ప్రక్రియ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. మూల్యాంకనంలో పాటించాల్సిన నిబంధనలపై డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డి తాజాగా మార్గదర్శకాలు విడుదల చేశారు. రాష్ట్రంలోని మొత్తం 26 జిల్లా కేంద్రాల్లో 10 రోజుల పాటు ఈ మూల్యాంకనం నిర్వహించనున్నారు. ఒక్కో అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు ఒక రోజుకు 40 జవాబు పత్రాలను అందిస్తారు. ఇందులో ఉదయం 20, మధ్యాహ్నం నుంచి 20 చొప్పున జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోవాల్యుయేషన్ ఫలితాల వెల్లడి షెడ్యూల్ ఖరారు చేసారు. ఏప్రిల్ 2వ తేదీతో పదో తరగతి పరీక్షలు పూర్తి కానున్నాయి. వీలైనంత త్వరగా మూల్యాంకనం పూర్తి చేసిన ఫలితాలను విడుదల చేయాలని ఏపీ విద్యా శాఖ భావిస్తోంది. ఫలితాలను సాధ్యమైనంత త్వరగా ప్రకటిస్తే విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. దీంతో.. పది రోజుల పాటు పరీక్షా పత్రాల వాల్యుయేషన్ తేదీలను ఖరారు చేసారు. ఫలితాల వెల్లడి పైన అధికారులు ఒక అంచనాకు వచ్చారు.

### రికార్డులు సృష్టించాలన్నా, వాటిని తిరగరాయాలన్నా
## ఒక్క టిడిపితోనే సాధ్యం: మంత్రి లోకేష్



**విజయవాడ, మార్చి29, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఏకైక ప్రాంతీ య పార్టీ తెలుగుదేశం అని, రికార్డులు సృష్టించా లన్నా, వాటిని తిరగరాయాలన్నా అది ఒక్క టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర ఐటీ, మానవ వన రుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాల యంలో జరిగిన సభలో ఆయన ఉద్వేగభరితం గా ప్రసంగించారు. జెండా మోసే కార్యకర్తలే పార్టీకి నిజమైన అధినేతలని, వారిని కాపాడు కోవడమే తన ప్రథమ కర్తవ్యమని ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, అధినేత చంద్ర బాబు దేశానికి చేసిన సేవలను లోకేశ్ గుర్తుచేశారు. ఎన్టీఆర్ తెచ్చిన సంక్షేమ పథకాలు, పాలనా సంస్కరణల గురించి చెప్పాలంటే రోజంతా పడుతుంది. చంద్రబాబు గారికి 75 ఏళ్లు వచ్చినా, ఆయన పనితీరు 25 ఏళ్ల యువ కుడి వేగంతో (స్పీడ్ 25) ఉంటుంది అని కొని యాడారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేయడంలో, దళితుడిని లోక్‌సభ స్పీకర్‌గా నిలబెట్టడంలో చంద్రబాబు దార్శనికత గొప్పదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంపై లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. క్లేమోర్ మైన్ల కే భయపడని రక్తం మాది. అలాంటిది అక్రమ కేసులకు భయపడతామా? టీడీపీ అడ్రస్ లేకుం డా చేస్తామన్న వాళ్లే ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారన్నారు. కార్యకర్తల సంక్షేమానికి రూ. 150 కోట్లు ఖర్చు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని తెలిపారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను గ్రామ స్థాయి నుంచి పొలిట్‌బ్యూరో స్థాయికి తీసుకెళతా మని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు అహంకా రం వీడి ప్రజలతో మమేకం కావాలని, లేదంటే గత పాలకుల గతే పడుతుందని హితవు పలికా రు. మాజీ సీఎం జగన్‌పై లోకేశ్ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. జగన్‌కు క్రెడిట్ చోరీ డిజార్డర్ అనే వింత వ్యాధి వచ్చింది. అందుకే ఇతరుల కష్టాన్ని తన ఖాతాలో వేసుకుంటున్నారు. ఈ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవాలి అని ఎద్దేవా చేశారు.

## అమరావతి నిర్మాణం రెండేళ్లలో పూర్తి



>> పట్టించుకోని నేతలు తనకు అక్కర్లేదంటూ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. క్రమశిక్షణతో పని చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను గుర్తించే పని లోకేశ్‌దే అని చెప్పారు. తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ఆదర్శంగా ఉండాలని వ్యక్తిగత ప్రవర్తన నుంచి ప్రతి అంశంలో టీడీపీ బ్రాండ్ నిలిపేలా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదని పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపు అని పసుపు జెండా నిరంతరం ఎగురుతూ రాష్ట్రం ఎప్పుడూ గెలవాలని అన్నారు. తెలుగుదేశం పుట్టుక నుంచి నేటి వరకు పార్టీ సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం అన్నీ సంచలనమే అని గుర్తుచేశారు. ప్రసంగం చివర్లో జై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు జై కొట్టారు. పార్టీ బలోపేతం కోసం పని చేస్తానంటూ కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఎవరు బాగా పని చేస్తే వారే ప్రజాప్రతినిధులు అవుతారని చెప్పారు. ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలకు, విధానాలను, క్రమ శిక్షణకు కట్టుబడి ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల వల్లనే మనం ఇక్కడ ఉన్నాం అని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నామని చెప్పారు. నాయకత్వం పెంపు కోసం నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ టీడీపీనే అని చెప్పారు. కార్యకర్తలకు రాజకీయ సాధికారత కల్పిస్తామని అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిన అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తామని న్యాయ బద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తామని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ప్రస్థానాన్ని చంద్రబాబు గుర్తుచేశారు. "టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రతి అడుగూ సంచలనమే, ప్రతి నిర్ణయమూ ప్రజాక్షేమమే. నాడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా బర్తరఫ్ చేస్తే, ప్రజలే రోడ్లపైకి వచ్చి ఉద్యమించి తిరిగి అధికారాన్ని కట్టబెట్టారు. 40 ఏళ్ల క్రితం టీడీపీ తెచ్చిన రూ.2కే కిలో బియ్యం పథకమే నేటి జాతీయ ఆహార భద్రతా చట్టానికి స్ఫూర్తి. మహిళలకు ఆస్తి హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటివి మనమే దేశానికి పరిచయం చేశాం. డ్వాక్రా సంఘాలతో మహిళా సాధికారతకు బాటలు వేశాం. బీసీలకు రాజ్యాధికారం, ఎస్సీలకు వర్గీకరణ, ఎస్టీలు, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేశాం అని వివరించారు. పోలవరాన్ని పూర్తి చేస్తామని అమరావతిలో మొదట ప్రారంభించిన పనులు 2028 ఆగస్టుకు పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తామని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇక మూడు ముక్కలాట లేదని ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అదే అమరావతి అని తేల్చిచెప్పారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి రాజకీయాలు చేస్తోందని తెలిపారు. వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారాలను పార్టీ తిప్పికొట్టాలని నిత్యం ప్రజల్లో ఉంటూ చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న 19 మంది కార్యకర్తలను చంద్రబాబు సత్కరించారు. సామాజిక మాధ్యమాల్లో 44ఈయర్స్ ఆఫ్ టీడీపీ హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ లో ఉంది. ఎక్స్‌లో రెండో స్థానంలో టీడీపీ హ్యాష్ ట్యాగ్ కొనసాగుతోంది. పెద్దసంఖ్యలో తెలుగుదేశం శ్రేణులు, ప్రజలు మద్దతు తెలిపారు. పార్టీ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను, సవాళ్లను ఎదుర్కొన్నామని చంద్రబాబు అన్నారు. "టీడీపీని ఫినిష్ చేస్తామన్న వారే ఫినిష్ అయ్యారు. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు, ప్రాణాలు కోల్పోయారు. నాపై అలిపిరిలో హత్యాయత్నం జరిగింది. 201924 మధ్య కాలంలో నన్ను కూడా అక్రమంగా జైల్లో పెట్టారు. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేశ్ యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారు. అయినా కార్యకర్తల అండతోనే ముందుకు సాగాం. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాల ఫలితమే" అని భావోద్వేగంగా ప్రసంగించారు. చంద్రయ్య అనే కార్యకర్త త్యాగాన్ని గుర్తుపెట్టుకుని, ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

### వారం - వర్జ్యం

30-03-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, శుక్లపక్షం, ఉత్తరాభాద్ర కార్తె
ద్వాదశి ఉ.7.10
మఖ మ.2.50
వర్జ్యం : రా.11.01-రా.12.39
దు.ము.12.36-మ.1.25, 2)మ.3.03-మ.3.52
శుభసమయం:ఉ.7.30-8.00
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

- **మేషం :** మీ ఓర్పు, సహనం మాటల చాతుర్యం వల్ల లాభపడతారు. విలువైన సమాచారం అందుకుంటారు.
- **వృషభం:** కొన్ని బాధ్యతల నుండి తప్పుకోవాలని భావిస్తారు. పరిస్థితులు మాత్రం అందుకు అనుకూలించవు.
- **మిథునం:** కుటుంబంలో ఐకమత్యత, అప్యాయత, అనురాగాలు లోపిస్తాయి. నరఘోష అధికంగా ఉంటుంది.
- **కర్కాటకం:** కొన్ని బాధ్యతల నుండి తప్పుకోవాలని భావిస్తారు. ఆదాయ, వ్యయాలలో సమతుల్యతను సాధించగలుగుతారు.
- **సింహం:** ఓ మంచి కార్యక్రమం కోసం వసూలు చేసిన చందాల విషయంలో వివాదం, నిందలు ఏర్పడతాయి.
- **కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఉద్యోగంలో మీ ప్రత్యేక శైలి నిలబెట్టుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు.
- **తుల :** కొన్ని విషయాలలో పట్టుదలతో వ్యవహరిస్తారు. సంతాన విద్యా విషయమై ఆందోళన వద్దు. వాహన సౌఖ్యం కలదు.
- **వృశ్చికం:** ఇతరులు చేయవలసిన శ్రమ మీరు చేయవలసి వస్తుంది. గృహం, వాహనాలు కొనుగోలు యత్నాలు చేస్తారు.
- **ధనుస్సు:** సామాజికంగా జరిగే మార్పులు మీపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.
- **మకరం:** జీవితంలో కొన్ని ముఖ్యమైన విషయాలు అనుకూల ఫలితాలను సాధిస్తారు. పరిస్థితి బలపడుతుంది.
- **కుంభం:** స్థిరాస్తులు కొనుగోలుచేస్తారు. నమ్మకద్రోహం అడుగడుగునా ఎదురవుతుంది. మీ మంచితనమే మీకు శ్రీరామరక్ష.
- **మీనం :** ప్రయోజనాలు పగవాళ్ళకు చేరకుండా జాగ్రత్త వహించండి. సామాజిక సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కేజి బేసిన్ గ్యాస్‌లో సగం రాష్ట్రానికి ఇవ్వాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**అమరావతికి చట్టబద్ధతపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడాన్ని సిపిఎం ఆహ్వానిస్తోంది**

**విజయవాడ, మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా- గోదావరి బేసిన్ గ్యాస్ ఉత్పత్తిలో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. 12వ ఆర్థిక సంఘం కూడా ఇదే సిఫార్సు చేసిందని డిమాండు చేశారు. అమరావతికి చట్టబద్ధతపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడాన్ని సిపిఎం ఆహ్వానిస్తోందన్నారు. సరైన నిర్ణయమని, అదే సమయంలో తీర్మానంపై మరింత స్పష్టత కావాలని శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రం విభజన అయినప్పటి నుండి అమరావతి రాజధానికి చట్టబద్దత ఉండాలని సిపిఎం డిమాండు చేస్తోందని, 2024 ఎన్నికల తరువాత సిపిఎం తొలిగా డిమాండు చేసిందని అన్నారు. అయితే చేసిన తీర్మానంలో అస్పష్టత ఉందని అన్నారు. అమరావతి అంటే ఏమిటో స్పష్టం చేయాలన్నారు. సిఆర్‌డిఏ మూడు జిల్లాల్లో ఉన్న విశాల ప్రాంతం అని అన్నారు. ఇందులో అమరావతి ఎక్కడ వరకో గుర్తించాలని అన్నారు. ఆదివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథంతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోందని, వినియోగదారులు, హోటల్ నిర్వాహకులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బుక్‌చేస్తే సిలిండర్ ఎప్పుడు వస్తుందో తెలియకపోవడంతో ఏజెన్సీల వద్దకు క్యూ కడుతున్నారని పేర్కొన్నారు. ఈ సంక్షోభానికి ఇరాన్‌పై దాడి ఫలితం అని అనిపిస్తున్నా ప్రభుత్వం గ్యాస్ సమస్యను పరిష్కరించడంలో విఫలమైందని తెలిపారు. రాష్ట్ర వనరులను సరిగా వినియోగించుకుంటే సంక్షోభం వచ్చేది కాదని పేర్కొన్నారు. కృష్ణా గోదావరి డి6 బేసిన్‌లో రోజుకు 21 వేల టన్నుల గ్యాస్‌ను ఉత్పత్తి చేసే సామర్థం ఉంటే దాన్ని రిలయన్స్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధంగా కేటాయించాయని, దీనివల్ల అత్యంత విలువైన మన సహజవనరులను రాష్ట్రం కోల్పోయిందని తెలిపారు. రిలయన్స్ పైపులైన్ల ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ నుండి విదేశాలకు పంపించి వేల కోట్లు సంపాదిస్తోందని వివరించారు. 12వ ఆర్థిక సంఘం సిఫార్సు ప్రకారం మన రాష్ట్రంలో ఉత్పత్తయ్యే గ్యాస్, అయిల్‌లో సగం మన రాష్ట్రానికి ఇవ్వాలని, దీనిలో కేంద్రానికి ఉన్న వాటాలో సగం వాటా ఉచితంగా ఇవ్వాలని అయినా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. కేజీ బేసిన్ డి6 రిలయన్స్‌కు కేటాయించిన సమయంలో 50 వేలమందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, నిర్మాణ సమయంలో 12 వేలమందికి ఉపాధి వచ్చిందని, తర్వాత ఉత్పత్తి సమయంలో నాలుగువేల నుండి ఐదువేలమంది మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ కంపెనీల అబద్దాలకు మచ్చుతునకని, రాష్ట్ర ప్రభుత్వం దీన్ని మోయడం మానుకోవాలన్నారు.

## ఇరాన్‌పై భూతల దాడుల కోసం 3500 మంది

**ఇప్పటికే పశ్చిమాసియాకు చేరాయంటున్న అమెరికా**

**వాషింగ్టన్, మార్చి 29:** ఇరాన్‌తో యుద్ధ వాతావరణం తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా కీలక చర్యలు చేపట్టింది. పశ్చిమాసియాలో తన సైనిక శక్తిని గణనీయంగా పెంచుతూ 3,500 మంది మెరైన్లు, నావికులతో కూడిన ఓ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను మోహరించింది. ఈ బలగాలు మధ్యప్రాచ్యానికి చేరుకున్నాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంటకామ్) ప్రకటించింది. యూఎస్ఎస్ ట్రిపోలీ యుద్ధ నౌకపై ఈ బలగాలు సెంటకామ్ బాధ్యతలు నిర్వర్తించే ప్రాంతానికి వచ్చాయని తెలిపింది. ఈ బృందంలో దాదాపు 3,500 మంది సైనికులతో పాటు, రవాణా, ఫైటర్ విమానాలు, దాడులకు అవసరమైన ఇతర యుద్ధ సామాగ్రి కూడా ఉన్నాయి. సముద్రం నుంచి, నేలపై నుంచి ఏకకాలంలో దాడులు చేయగల సామర్థం ఈ బలగాలకు ఉంది. వ్యూహాత్మక ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం, పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తీరప్రాంత లక్ష్యాలపై దాడులు చేయడం వంటి వేగవంతమైన ఆపరేషన్ల కోసం ఈ తరహా యూనిట్లను ఉపయోగిస్తారు. మధ్యప్రాచ్యానికి మరో 10వేల మంది సైనికులను పంపే ప్రతిపాదనను పెంటగాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. దౌత్య మార్గాలతో పాటు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరిన్ని సైనిక ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉంచడమే దీని లక్ష్యమని తెలుస్తోంది. ఈ బలగాలను ఇరాన్‌కు సమీపంలో, ముఖ్యంగా ఆ దేశానికి కీలకమైన చమురు ఎగుమతి కేంద్రమైన ఖర్గ్ ద్వీపంపై దాడికి వీలుగా ఉండే ప్రాంతాల్లో మోహరించే అవకాశం ఉందని రక్షణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడికి రూ2.01కోట్లు విరాళం




**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఆదివారం బెంగుళూరుకు చెందిన బిల్వ ఇన్ఫ్రా సంస్థ టిటిడి బర్డ్ ట్రస్టుకు కోటి రూపాయలు విరాళంగా అందించింది. ఆ సంస్థ ఎండీ ప్రవీణ్ ఎస్.నాయర్ తిరుమలలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరికి విరాళం డిడిని అందజేశారు. అలాగే విశాఖపట్నానికి చెందిన దేవి ఫిషరీస్ సంస్థ ఆదివారం శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు 1,01,25,000 కోట్ల రూపాయలు విరాళంగా అందించింది. ఆ సంస్థ డైరెక్టర్లు ఇంద్రనీల్ చిట్టూరి, మహేంద్ర యార్లగడ్డ తిరుమలలో టిటిడి అదనపు ఇఒసి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డిడిని అందజేశారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

### - శ్రీవారి సేవలో న్యాయమూర్తులు




**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు ప్రజలకు మంచి జరగాలని, ఏడుకొండల వేంకటే శ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు న్యాయ మూర్తులు తెలిపారు.ఆదివారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో సుప్రీంకోర్టు పూర్వన్యాయమూర్తి జస్టిస్ అశోక్‌భూషణ్, కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ మన్మధరావు కుటుంబంతోకలసి స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల

మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి వసంతోత్సవాలు

### - నేటి నుండి మూడురోజులు నిర్వహణ



**తిరుమల,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** వేసవితాపం నుండి కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఉపశమనం కల్పిస్తూ మూడురోజులు నిర్వహించే వసంతోత్సవాలు నేటి నుండి కన్నుల పండువగా జరగనున్నాయి. వైఖానస ఆగమోక్తంగా ఆలయ అర్చకులు, అధికారులు ఈ క్రతువులను ఆలయానికి పడమరవైపు వసంత మండపంలో వేదోక్తంగా నిర్వహించనున్నారు. సోమవారం నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వ హించడం ఆనవాయితీ. తొలిరోజు నేటి ఉదయం 6.30 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా మలయప్ప స్వామి నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు మార్చి 31న శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామివారు ఉదయం 8 నుండి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 01న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి సాయంకాలానికి ఆలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో పాలు,

పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. కాగా ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి వసంతోత్సవమని పేరు ఏర్పడింది.

ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో మార్చి 30 నుండి ఏప్రిల్ 01వ తేదీ వరకు మూడురోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను, మార్చి 31న అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది.

## నేడు తిరుపతికి సిఎం చంద్రబాబు

### - పి4 పై పద్మావతివర్సిటీలో సమావేశం



**తిరుపతి, మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు తిరుపతికి విచ్చేస్తున్నారు. ఒకరోజు జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం తిరుపతి పద్మావతి మహిళా వర్సిటీ ఆడిటోరియంలో పి4 కార్యక్రమం లో లబ్ధిదారులతో మాట్లాడనున్నారు. ఇందుకు ఏర్పాట్లను ముఖ్యమంత్రి కార్య క్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ ,తిరుపతి జిల్లా ఎస్పీలంకెల సుబ్బ రాయుడు , నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్యతో కలిసి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పరిశీలించారు.

## ఏప్రిల్ 14 లోగా 25వేల గృహాలకు సోలార్ విద్యుత్

### - ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతి,మార్చి 29ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడీసీఎల్ పరిధిలో ఏప్రిల్ 14వ తేదీలోగా 25వేల గృహాలకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటును లక్ష్యంగా నిర్దేశించామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతి సమీపంలోని రేణిగుంట పారిశ్రామికవాడలో సోలార్ పరికరాల గోడౌన్ ను ఆదివారం సిఎండి శివశంకర్ లోతేటి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ అమర్చేందుకు సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ 4వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఖిసూర్యఘర్ ఉత్సవ్ఖి కార్యక్రమం ద్వారా సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారుల్లో చైతన్యవంతం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని వివరించారు. సూర్యఘర్ ఉత్సవ్ కార్యక్రమం ముగిసేలోగా సంస్థ పరిధిలోని తొమ్మిది జిల్లాల్లో 25 వేల ఎస్సీ,ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే సంబంధిత ఏజెన్సీలను ఆదేశించినట్లు తెలిపారు. ఆయా ఏజెన్సీలు నిర్దేశిత సమయంలోగా వనుల్ని పూర్తి చేసేందుకు సిబ్బందిని కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో ఇప్పటివరకు 29వేల గృహాలకు సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయని తెలియజేశారు. సంస్థ పరిధిలోని 36 సెక్షన్లలో 58 యండబ్ల్యుపి సామర్థంతో 29వేల సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయని, వాటిలో ఇప్పటికే 1400 గృహాలకు సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయని వివరించారు. మిగిలిన గృహాలకు సంబంధించిన సోలార్ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, ఎం. ఉమాపతి, జనరల్ మేనేజర్.

## అమరావతికి చట్టబద్ధత

### అమిత్‌షాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు

**విజయవాడ మార్చి 29 ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. 2015 అక్టోబర్ 22న ప్రధాని మోదీ, అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న తన చేతుల మీదుగా రాజధానికి శంకు స్థాపన జరిగిన విషయాన్ని వెంకయ్య గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం అందించిన సాయం గురించి ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

2019 తర్వాత జరిగిన పరిణామాలు, ఎదురైన ఇబ్బందులను వివరిం చారు. భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదించాలని వెంకయ్య నాయుడు కోరారు. ఈ విషయంపై అమిత్ షా సానుకూలంగా స్పం దించారు.

## కృష్ణా జిల్లాలో బాలుడి హత్య, దాడిలో అతని నానమ్మకు తీవ్రగాయాలు

**విజయవాడ మార్చి 29 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. నందివాడ మండలం పెదలింగాలలో పదేళ్ల బాలుడిని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. శనివారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఈ ఘటన చోటుచేసుకుంది. నానమ్మ లక్ష్మి తో కలిసి బాలుడు బాలాజీ ఇంట్లో నిద్రిస్తుండగా దుండగులు దాడికి పాల్పడ్డారు. దీంతో బాలాజీ మృతిచెందగా వృద్ధురాలు లక్ష్మికి తీవ్రగాయాలయ్యాయి. ఆమెను విజయవాడలోని ఓ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వృద్ధురాలి పరిస్థితి విషమంగా ఉంది. నందివాడ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. సిమెంట్ రాళ్లతో ఇరువురినీ బలంగా కొట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాలుడు, వృద్ధురాలిపై దాడికి గల కారణాలు తెలియరాలేదు.

## పల్నాడులో విషాదం.. డాక్టర్ కుటుంబం ఆత్మహత్యాయత్నం

### భార్య, కూతురు మృతి, ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న భర్త

**గుంటూరు, మార్చి 29, ప్రభాతవార్త ప్రతినిధి :** పల్నాడు జిల్లా నరసరావుపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని ఓ లాడ్జిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన కలకలం రేపుతోంది. ఇందులో భార్య, కూతురు మృతి చెందగా, ప్రాణాలతో భర్త కొట్టుమిట్టాడుతున్నాడు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సాతులూరుకు చెందిన డాక్టర్ గోపి కుటుంబం మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో నివాసం ఉంటోంది. భోపాల్ ఎయిమ్స్ ఆస్పత్రిలో గోపి డాక్టర్‌గా అతని భార్య శంకర కుమారి నర్సుగా పని చేస్తున్నారు. వారికి మూడేళ్ల చిన్నారి మోనిక ఉంది. కూతురు మోనికకు డౌన్ సిండ్రోమ్ అనే వ్యాధి ఉండటంతో కుటుంబంలో కొంతకాలంగా మానసిక ఒత్తిడి ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.అయితే గోపి శనివారం రాత్రి 10 గంటల సమయంలో నరసరావుపేట పట్టణంలో ఓ లాడ్జిలోని రూమ్ నెంబర్ 304లో దిగారు.ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం గోపి, తన భార్య, కూతురుతో కలిసి చేతులకు క్యాన్యులాలు పెట్టుకుని మత్తు ఇంజక్షన్ చేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆత్మహత్యాయత్నానికి ముందు ఈ దృశ్యాలను, లాడ్జీ లొకేషన్‌ను కుటుంబ సభ్యులకు పంపించినట్లు చెబుతున్నారు.

# 'కార్యకర్తే అధినేత' టిడిపి భవిష్యత్తుకు ఢోకా లేదు

### - పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు - లోకేశ్ నాయకత్వం.. భవిష్యత్తుకు భరోసా



**విజయవాడ,మార్చి29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొని నిలబడటానికి కార్య కర్తల త్యాగాలే కారణమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. కార్యకర్తలే పార్టీకి ఊపిరి అని, వారి చెమట చుక్కల ఫలితంగానే నేడు పసుపు జెండా రెపరెపలాడుతోందని కొనియాడారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సామాన్య కార్యకర్తలను వేదికపైకి ఆహ్వానించి గౌరవించడం టీడీపీ గొప్పతనానికి నిదర్శనమని పల్లా అన్నారు. "కార్యకర్తే అధినేత" అనే నినాదాన్ని తమ పార్టీ నిజం చేసిందని చెప్పారు. 44 ఏళ్ల ప్రస్థానంలో పార్టీ నిలబడిందంటే అది కేవలం కార్యకర్తల వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు, ఇతర ప్రాంతాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. టీడీపీ కార్యకర్తల గుండెచప్పుడు లేకపోతే ఈ ఉద్యమమే లేదని ఆయన పేర్కొన్నారు. 1982కు ముందు రాజకీయాలు ఒక వర్గానికే పరిమితమయ్యాయని, పేదలు, రైతులు రాజకీయాల్లోకి రావాలంటే ఎగతాళి చేసేవారని పల్లా గుర్తుచేశారు. అణగారిన వర్గాల ఆవేదన నుంచి పుట్టిన ఎన్టీఆర్, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటడమే కాకుండా, సామాన్యులకు రాజకీయ అధికారాన్ని అందించారని కొనియాడారు.ఎన్టీఆర్ స్థాపించిన సిద్ధాంతాలను, ఆశయాలనుచంద్రబాబు అదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. సంక్షేమం, అభి వృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. నీతి, నిజాయతీతో పనిచేస్తే సామాన్య కార్యకర్తకు కూడా పార్టీలో ఉన్నత స్థాయి లభిస్తుం దనడానికి తానే ఒక నిదర్శనమని అన్నారు. అలాగే, తన తండ్రికి ఎన్టీఆర్, చంద్రబాబు ఇచ్చిన గుర్తింపును గుర్తుచేసుకున్నారు. పార్టీ భవిష్యత్తు గురించి ప్రస్తావిస్తూ, యువనేతలోకేశ్ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. "మన భవిష్యత్తుకుఢోకా లేదు. యువగళం పాదయాత్ర ద్వారా తన సత్తాను ప్రపంచానికి చాటిచెప్పిన నాయకుడు లోకేశ్.

## ప్రభావశీల నేతల్లో రామ్మోహన్‌నాయుడు

### - ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక సంచికలో వెల్లడి - ఎదిగిన తీరు, మంత్రిగా పనితీరుకు ప్రశంసలు - మోడీ, అమిత్‌షా, జైశంకర్, రాహుల్ గాంధీ సరసన రామ్మోహన్‌నాయుడు



**శ్రీకాకుళం, మార్చి 29 ప్రభాతవార్త:** భారతదేశంలోని అత్యంత ప్రభావ వంతమైన యువ నాయకుల్లో ఒకరిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిలిచారు. ప్రముఖ పత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో మార్చి ప్రత్యేక సంచిక ప్రచురితమైన 'భారతదేశంలోని అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు' జాబితాలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేరారు. సమాజంపై చూపిన ప్రభావం, ప్రజలను ఆకర్షించిన తీరు, క్లిష్ట సమయాల్లో తీసుకున్న గొప్ప నిర్ణయాలు, ఇలా పలు కీలక అంశాలను ప్రామాణికంగా తీసుకుని రామ్మోహన్ నాయుడును ఈ జాబితాలో చేర్చినట్టు పత్రికా యాజమాన్యం పేర్కొంది. కాగా ఇదివరకే మోదీ, అమిత్‌షా, జై శంకర్, రాహుల్ గాంధీ, నిర్మలా సీతారామన్, యోగి ఆదిత్యనాథ్.. ఇలా పలువురు నేతలు ఈ జాబితాలో ఉన్నారు. ఇప్పుడు వారి సరసన రామ్మోహన్ నాయుడు చేరారు. భారతదేశంలో అతి పిన్న వయస్సు కలిగిన కేబినెట్ మంత్రుల్లో ఒకరైన రామ్మోహన్ నాయుడు, వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశ విమానయాన రంగాన్ని నడుపుతున్నారు. ఈ స్థాయి ఎదుగుదలకు దారి తీసిన అంశాలు, కేంద్ర మంత్రిగా ఆయన పని తీరును సంచికలో ప్రత్యేక వ్యాసంగా పొందు పరిచారు. మోడీ కేబినెట్‌లో విమానయాన శాఖను నడుపుతున్న రామ్మోహన్‌నాయుడు దేశంలోని అత్యంత ప్రభావవంతమైన యువ రాజకీయ నాయకుల్లో ముందున్నారు. గతేడాది అహ్మదాబాద్‌లోఫ్లైట్ కూలిపోయిన సంఘటన, డిసెంబర్‌లో ఇండిగో విమానయాన సంస్థలో విస్తృత అంతరాయాలు సంక్షోభాలను నిర్ధారించడంలో స్పష్టమైన సందేశాలు ఇచ్చి నిర్వహించారని ఈ వ్యాసంలో విశ్లేషించారు.

## పేదల పాలిట వరప్రదాయిని సిఎం సహాయనిధి: మంత్రి నారాయణ

### - 20 నెలల్లో 384 మందికి 3.72 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం** :అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ వర్తించని పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయినిగా మారిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు నగరంలోని గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరగింది. 59 మంది లబ్దిదారులకు 39,87,541 విలువైన చెక్కులను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. చెక్కులు అందుకొన్న వారిలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వద్ద 17 ఏళ్లుగా పని చేస్తున్న వాచ్‌మెన్ శ్రీనివాసులు కూడా ఉండటం మంత్రి మంచి తనానికి నిదర్శనమని టీడీపీ నేతలు ప్రశంసించారు. సిటీ నియోజకవర్గంలో ఇరవై నెలల్లో 384 మంది పేదలకు ఆర్థిక వెసులుబాటు కల్పించి 3,72,81,092 నిధులను మంజూరు చేయించి కష్టకాలంలో కొండంత అండగా నిలిచిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజేతారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, ప్రెసిడెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల నియామకాల్లో అత్యంత పారదర్శకత

### - వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**విజయవాడ.మార్చి 29.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్య శాఖ (డైరెక్టర్ అఫ్ పబ్లిక్ హెల్త్ డీహెచ్) ద్వారా మెడికల్ ఆఫీసర్ల పోస్టుల భర్తీని తొలిసారిగా ఆన్లైన్ కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించబోతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎంబీబీఎస్ అర్హతతో సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస్) పోస్టులకు ఎంపికైన వారికి అత్యంత పారదర్శక విధానంలో పోస్టింగ్ ఉత్తర్వులను ఆన్లైన్ ద్వారా కౌన్సెలింగ్ ద్వారా ఇవ్వబోతున్నామని చెప్పారు ఏపీ ఆన్లైన్ వారి సహకారంతో సోమవారం నుంచి నిర్వహించబోతున్న కౌన్సెలింగ్ పోస్టింగ్ ఉత్తర్వుల జారీ 34 గంటల్లోగానే ముగుస్తుందని వెల్లడించారు. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన (ఇచ్ఛికాలు) కు అనుగుణంగా 611 వైద్యుల నియామక పోస్టింగు ఉత్తర్వులను ఆటోమేటిగ్గా ఆన్లైన్ ద్వారానే ఇస్తామని ప్రకటించారు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి (రిజర్వేషన్, ఇతర) అభ్యర్థులకు పోస్టింగులు ఇస్తామని తెలిపారు. ఈ మేరకు వేడిక్కడ ఓ ప్రకటన జారీచేశారు.గతంలో జూమ్ కాన్ఫరెన్స్ విధానంలో డిస్ప్లే చేసిన ఖాళీలకు అనుగుణంగా పోస్టింగులు పొందారు స్థానికంగా ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా కౌన్సెలింగ్ కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లి అక్కడ ప్రకటించిన వివరాల మేరకు పోస్టింగులు పొందారు. ఈ విధానంలో ఎక్కువ సమయం పడుతుంది. నిర్వహణ ఏర్పాట్లు పెద్ద స్థాయిలో చేయాల్సి వస్తుంది. ఈ విధానానికి భిన్నంగా.. అభ్యర్థులకు సానుకూలంగా ఉండేలా..పారదర్శకత మరింత పెరిగేలా ఆన్లైన్ కౌన్సెలింగ్ జరగబోతుంది. ఆసుపత్రుల వారీగా ప్రకటించిన పోస్టులన్నింటికి ప్రాధాన్య క్రమంలో అభ్యర్థులు అప్షను ఇచ్చుకోవాల్సి ఉంది. ఇందులో ఎటువంటి పరిమితులు లేవు. దీనికి అనుగుణంగా అభ్యర్థులు ఆప్షన నమోదు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆఫీసర్లు, బోధనాసుపత్రుల్లో ట్యూటర్ల కేటగిరిల్లో కలిపి మొత్తం 638 ) పోస్టులకు ఎంపికచేసిన వారి జాబితాను ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ నియామకాల బోర్డు ప్రకటించింది. నోటిఫికేషన్ జారీ చేసిన అనంతరం పలు పోస్టులు పెరిగాయి.

ఇలా మొత్తం 638 పోస్టుల్లో 124 ట్యూటర్ల పోస్టులు ఉన్నాయి. వెరిఫికేషన్ చేయాల్సి ఉన్నందున స్పోర్ట్స్ కోటా కింద ఉన్న పోస్టులు మినహాయించి, మిగిలిన 611 పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుంచి సోమవారం ఉదయం 11 మంగళవారం సాయంత్రం 6 గంటల మధ్య (మొత్తం 31 గంటలు) అప్షన్లు స్వీకరిస్తారు.

## స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యం

### - మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ వేడుకలు

### పేదలకు కూడు, గూడు కల్పనే ధ్యేయం : మంత్రి



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం** కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలన, సీల్డ్ కవర్ సీఎంల సంస్కృతికి వ్యతిరేకంగా 1982లో టీడీపీ ఆవిర్భవించిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే కాంగ్రెస్‌ని మట్టికరిపించి అధికారం చేపట్టిన మహా నేత స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నారు. అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఐదేళ్ల జగన్ అరాచక పాలనతో విసిగిపోయిన జనంకి ప్రజారంజక పాలన అందిస్తూ అన్ని వర్గాల మన్నన పొందుతున్నారన్నారు. ఆదివారం నెల్లూరులోని గోమతి నగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నేతలు కార్యకర్తలతో కలిసి మంత్రి నారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నేతలతో కలిసి నివాళులర్పించారు. పార్టీకి విస్తృత సేవలందించిన 9 మంది కార్యకర్తలను సన్మానించి అభినందనలు తెలిపారు. సిద్ధాంతాలను ఆచరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక పాలన, సీల్డ్ కవర్ సీఎంల సంస్కృతికి వ్యతిరేకంగా ఆత్మగౌరవ నినాదంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీని స్థాపించారన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించి 201 స్థానాల్లో ఘన విజయం సాధించిన మహానేత రామారావుని గుర్తు చేశారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని విశ్వసించిన ఎన్టీఆర్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన సంక్షేమ పథకాల ఆరాధ్యుడుగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. మహిళకు ఆస్తిలో సగ భాగం, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారని, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండలి వ్యవస్థతో ప్రజా పరిపాలన తెచ్చారని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఉండాలని సంకల్పించిన పక్కా ఇంటికి ప్రణాళిక రూపొందించిన మొట్టమొదటి నేత ఎన్టీఆరే అన్నారు. అదే స్ఫూర్తితో ఆయన ఆశయ సాధన కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, దానికి కొనసాగింపుగానే 7 లక్షల టిడ్కో ఇళ్లకు 2014 లోనే శ్రీకారం చుట్టారన్నారు. జగన్ ప్రభుత్వం రెండు లక్షలా అరవై వేలకు కుదించేసిందని, వాటిని కూడా అసంపూర్తిగా వదిలేసి, డబ్బులు కట్టిన పేదలను నట్టేట ముంచిందని ఆరోపించారు. తాజాగా టిడ్కో ఇళ్ల కోసం సీఎం 4400 కోట్లు కేటాయించారని జూన్ కల్లా ఇళ్లను పూర్తి చేసి అర్హులైన అక్క చెల్లమ్మలకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వ అసమర్ధ, దుర్మార్గ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిదారుణంగా తయారైందని, రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. పెట్టుబడులు రాబట్టేందుకు సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో మంచి పరిశ్రమ నెలకొల్పుతామని, ఆమంచర్లలో కూడా మరో పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని మరో సారి స్పష్టం చేశారు. కష్టపడ్డ వారికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని, నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని కార్యకర్తల కోసం ఏడాదికి నా సంక్షేమ నిధి నుంచి పది కోట్లు వెచ్చిస్తున్నానన్నారు. ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తు న్నానని, అందరి సహకారంతో నెల్లూరుని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ వంటి దార్శనిక నేతతో కలిసి పని చేయడం తన అదృష్టమన్నారు. పార్టీ బలోపేతం కోసం, కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారాయణ చేస్తున్న కృషి అజరామరమని కొనియాడారు. అ

09ATP30_09ATP30.qxd 30-03-2026 AM 12:29 Page 1



## దేవాలయాల స్వయం ప్రతిపత్తి పై వి హెచ్ పి అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న విశ్వహిందూ పరిషత్

పెనుకొండ మార్చి 29 ప్రభాతవార్త

దేవాలయాల స్వయం ప్రతిపత్తి పై పెనుకొండ పట్టణంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వీ హెచ్ పి నాయకులు మాట్లాడుతూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి, ఆలయాలకు స్వయంప్రతిపత్తి సాధించే విషయమై విశ్వ హిందూ పరిషత్ జాతీయ ఉద్యమమునకు శ్రీకారము చుట్టింది. అందులో భాగంగా 05, జనవరి 2025న విజయవాడ నందు లక్షలాది మంది హిందూ బంధువులతో హైందవ శంఖారావం నిర్వహించడం జరిగినది. హైందవ శంఖారావం స్ఫూర్తితో విశ్వ హిందూ పరిషత్ కేంద్ర, క్షేత్ర, ప్రాంత పెద్దల సహకారంతో దేవాలయాల స్వయం ప్రతిపత్తి ముసాయిదా చట్టం తయారు చేసి ఏ పీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సి.ఎం పవన్ కల్యాణ్ కి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి సమర్పించడమైనది. విశ్వ హిందూ పరిషత్ తరపున రాష్ట్రం మొత్తం మీద హిందూ సంఘాల పెద్దలను కలిపి ప్రతి జిల్లా కేంద్రం లోనూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి ముసాయిదా చట్టం మీద హిందూ జనజాగృతి కోసం అవగాహన సదస్సులను నిర్వహిస్తోంది అని తెలిపారు. ఇదే క్రమములో ఆదివారం పెనుకొండ పట్టణం నందు గల శ్రీకాశివిశ్వేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణములో సాధు సంతులతో, ప్రాంత పెద్దలు, పరివార క్షేత్రాల పెద్దలు, హిందూ బందువులతో కలిపి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో నిత్య తృప్తానంద దాస్ స్వామీజీ, అహోబిళం క్షేత్రం వారు డాక్టర్ పి.రామమూర్తి , ప్రాంత సేవ ప్రముఖ్, శ్రీశివశంకర్, ప్రాంత అర్చక, పురోహిత ఏవం మట మందిర ప్రముఖులు పాల్గొని దేవాలయాల స్వయం ప్రతిపత్తి అవశ్యకతను వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమములో వి. హెచ్.పి జిల్లా అధ్యకులు రామక్రిష్టప్ప చౌదరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా, ప్రఖండ కార్యకారిణి, జిల్లా నలుమూలల నుండి హిందూ బంధువులు పాల్గొన్నారు.

## జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అమరాపురం మార్చి 29 ప్రభాతవార్త



జెండా ఎగరవేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని అలదపల్లి నందు తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి జండా ఆవిష్కరణ నిర్వహించి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు మమేకమై ఉత్సాహంగా పార్టీ జెండాను ఆవిష్కరణ చేయడంతో పాటు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమం నందు స్థానిక మాజీ సర్పంచ్ పాండురంగప్ప, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, పంచాయతీ టిడిపి కన్వీనర్ మాజీ సర్పంచ్ చంద్రప్ప, మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, పీల్డ్ అసిస్టెంట్ ముద్ద రాజు, అశోక్, అలదపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ మండల క్లస్టర్ కన్వీనర్ గా అగ్రహారంనవీన్



సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

అమరాపురం మార్చి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామానికి చెందిన నవీన్ కు ఉత్తమ మండల క్లస్టర్ కన్వీనర్ గా ఎంపిక చేస్తూ టిడిపి కేంద్ర కార్యాలయం నుండి సమాచారం రావడంతో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ఆదివారం ఘనంగా సన్మానం అదేవిధంగా ఉత్తమ యూనిట్ ఇన్చార్జిగా గొల్ల మారనపల్లి గౌడ రంగప్పను కూడా ఎంపిక చేయడంతో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు ఘనంగా సన్మానం చేశారు. తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రకటించిన మడకశిర నియోజకవర్గం ఉత్తమ మండల క్లస్టర్ ఇన్చార్జిగా గా ప్రకటించినందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ,రాష్ట్ర యువ నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ కి ,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు అగ్రహారం నవీన్ తెలిపారు. అదేవిధంగా గౌడ రంగప్ప కూడా ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం



కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

పరిగి మార్చి 29 (ప్రభాత వార్త )

సత్యసాయి జిల్లా మండల కేంద్రమైన పరిగి స్థానిక సర్కిల్ కూడలిలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పార్టీ మద్దతు దారులు, తెలుగుదేశం పార్టీ44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మొదటగా పార్టీ జెండా ఎగురవేసి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకను ఘనంగా నిర్వహించారుతదనంతరం వక్తులు మాట్లాడుతూ తెలుగు వాడి ఖ్యాతిని దిశ దశలా వ్యాప్తి చేసిన ఘనత, తెలుగు ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకు వచ్చి, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లుగా భావించిన మహనీయుడు తారక రామారావు అని కొనియాడారు, రాష్ట్రం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు విజ న్ తో, లోకేష్ చరిష్మా తో అభివృద్ధి లో రాష్ట్రం ముందుకు సాగుతూ ఉందని, బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగు దేశం పార్టీ అని నిన్నదించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవిందరెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమయ్య, అంజి, తదితర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ కూటమి ప్రభుత్వ కృషి ఫలితం.

**- ఇన్‌చార్జి పదవి కోసం ఆర్డీటీ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని తలారి రంగయ్యపై విమర్శలు**

**- రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్ బృందం ఆరోపణ**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కళ్యాణదుర్గం, మార్చి 29 ప్రభాతవార్త

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ (విదేశీ నిధుల స్వీకరణ అనుమతి) రెన్యూవల్ సాధించడం కూటమి ప్రభుత్వ సమిష్టి కృషి ఫలితమేనని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్ పేర్కొన్నారు. ఆదివారం కళ్యాణ దుర్గంలోని ప్రజావేదికలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయనతో పాటు కురుబ సంఘం నాయకుడు దొణస్వామి, బీకే గోవిందప్ప మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 1969 నుంచి విద్య, ఆరోగ్యం, గ్రామీణా భివృద్ధి రంగాల్లో సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధుల ప్రవాహం 2021లో కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, అప్పటి ప్రజాప్రతినిధులు సమస్య పరిష్కారానికి సమర్థంగా కృషి చేయలేదని విమర్శించారు. 2024 ఎన్నికల ముందు యువగళం యాత్ర సందర్భంగా నారా లోకేష్ ఆర్డీటీ సమస్యను అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కూడా ప్రజలకు ఇదే హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లా ప్రజాప్రతినిధులు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిసి ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్‌కు విజ్ఞప్తి చేశారని తెలిపారు. నిరంతర ప్రయత్నాల ఫలితంగానే అనుమతి పునరుద్ధరణ సాధ్యమైందని పేర్కొన్నారు. వైసీపీ నాయకుడు తలారి రంగయ్య ఆర్డీటీ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించు కుంటున్నారని ఆరోపించారు. ఇన్‌చార్జి పదవిని కాపాడుకునేందుకు పాదయా త్రలు, పోస్టుకార్డ్ ఉద్యమాలు నిర్వహిం చడం ప్రజలను తప్పుదోవ పట్టించడ మేనని విమర్శించారు. ప్రజల స్పందనపై భయంతోనే పోలీసు భద్రత మధ్య పాదయాత్ర చేపట్టారని ఎద్దేవా చేశారు. ఆర్డీటీ సామాజిక సేవా సంస్థల అంశాలు రాజకీయ వాదోపవాదాలకు కేంద్రంగా మారడం కొత్త కాదని, ఎఫ్‌సీఆర్ఏ అనుమతులు సాధారణంగా కేంద్ర ప్రభుత్వ పరిశీలన, నిబంధనల అమలు, పరిపాలనా ప్రక్రియలపై ఆధారపడి ఉంటాయన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుపై అనవసర ఆరోపణలు చేయడం మానుకోవాలని నాయకులు హెచ్చరించారు.

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తాం

రొళ్ల మార్చి29 (ప్రభాతవార్త):



టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన దృశ్యం

మండల వ్యాప్తంగా ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అనేక అమూల్యమైన సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించి పేదల జీవన విధానాన్ని మార్చారన్నారు. పటేల్‌పట్వారీ వ్యవస్థను రద్దు చేసి ప్రజలకు మేలు చేకూర్చి రెండు రూపాయల కిలో బియ్యం పథకం, ఛన్ల వంటి పథకాలను ప్రారంభించిన అరుదైన నాయకుడు అన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ ప్రభుత్వానిదేనని తెలిపారు. కూడు, గూడు, గుడ్డ వంటి పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేశారని చెప్పారు. సంక్షేమ పథకాల అమలుకు ఎన్టీఆర్ ఆద్యుడని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఈరన్న ,సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీ ఐఐసి డైరెక్టర్ రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప, నాయకులు డీలర్ నాగరాజు, యువ నాయకులు ఆనంద్, మీసేవ వెంకటేష్, భరత్, తదితర క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం

**- డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహించిన పరిగి ఎస్ ఐ రంగడు యాదవ్**

పరిగి మార్చి 29(ప్రభాత వార్త ):



డ్రోన్ కెమెరా లతో పర్యవే క్షిస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలంలోని కొడిగినహళ్లి గ్రామం పరిసర ప్రాంతాల్లో ఆదివారం పరిగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రంగడు యాదవ్ ఆధ్వర్యంలో డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహించారు. గ్రామ శివారు ప్రాంతాల్లో అనుమానాస్పద అసాంఘీక కార్యకలాపాలు, అక్రమ రవాణా వంటి అంశాలపై నిఘా పెట్టేందుకు ఈ డ్రోన్ సర్వైలెన్స్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, శాంతి భద్రతలను కాపాడడం కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీస్ శాఖ ముందుకు సాగుతోందని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా అనుమానాస్పద విషయాలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం

గుడిబండ మార్చి 29 ప్రభాతవార్త



తెదేపా ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని నందమూరి తారక రామా రావు విగ్రహం వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి కూడు, గూడు, గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీని అతి తక్కువ సమయంలో అధికారంలోకి తీసుకువచ్చారని, అలాగే ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి, తెదేపా జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, ఎంపిటిసి వనజా శశిధర్, కెఎన్ పల్లి సురేష్, సింగిల్ విండో డైరెక్టర్ ప్రకాష్, భీమరాజు, క్రిష్ణప్ప, నజీర్ భోజరాజు, శ్రీరామప్ప, నిరంజన్, జనార్దన్, ఈరన్న తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజినేయస్వామి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల



స్వామి పూజల్లో పాల్గొన్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

అగళి, మార్చి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోడిపల్లి గ్రామంలో వెలిసిన పురాతన ఆంజినేయస్వామి ఉత్సవ వేడుకల్లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ముందుగా జలది ఉత్సవం, కలిశ స్థాపన, హోమాది కార్యక్రమాలు జరిగాయి. అభిషేకాలు తెల్లవారు జామునుంచే స్వామికి నిర్వహించారు. స్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహామంగళహారతి అభిషేకాలు అంతనరం భక్తులకు ఆలయ మండలివారు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆంజినేయస్వామి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, నాయకులు జయరామ్, గోవిందు, రమేష్, మల్లిక, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- బడుగు బలహీన వర్గాలకు రాజకీయ గుర్తింపు తెలుగుదేశం పార్టీ వల్లే**



ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టిడిపి శ్రేణులు

అగళి, మార్చ్29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకుని 45వ ఏట అడుగుపెడుతున్న సందర్భంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. బస్టాండ్ ప్రాంతంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు దివంగత ఎన్టీ రామారావు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరించారు బడుగు బలహీన వర్గాలకు రాజకీయ గుర్తింపు తెచ్చింది తెలుగుదేశం పార్టీ అని నాయకులన్నారు. కూడు గుడ్డ నీడ అని నినాదంతో తెలుగుదేశం పార్టీ ని స్థాపించారని తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీ ఆవిర్భవించింది అన్నారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం 50 రూపాయలకు హార్స్ పవర్ విద్యుత్ సింగల్ విండో వ్యవస్థ మండల వ్యవస్థను తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిందన్నారు అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్నారని అభివృద్ధి సంక్షేమానికి భారతదేశంలో చిరునామాగా తెలుగుదేశం పార్టీ మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎంపీపీ రేణుక కామరాజు నాయకులు శ్రీనివాస్ రాజన్న నరసింహమూర్తి మాజీ ఎంపీ బసవరాజు రమేష్ మార్కెట్ డైరెక్టర్ కంచు యాదవ్ రాజన్న కర్రి అన్న శివలింగప్ప మల్లికా రామకృష్ణప్ప గురునాథ్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తీరిన త్రాగునీటి సమస్య



పంపు సెట్టులో పైపులు వదిలి నీటిని వదులుతున్న దృశ్యం

అగళి మార్చ్ 29, ప్రభాతవార్త

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలిసిన వెంటనే ఆ ఇద్దరు నాయకులు పక్షుల వాలిపోయి సమస్యను పరిష్కరించే వరకు నిద్రపోని వైనం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి మండల పరిధిలోని ముత్తేపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను తెలుసుకొని ఒకటి కాదు కదా ఏకంగా రెండు బోర్లను తవ్వించి నీటి సమస్యను తీర్చడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు తవ్వించిన బోర్ లో సమృద్ధిగా నీళ్లు పడడంతో కొత్త బోర్లకు ముందుగానే పంపుసెట్టు మోటర్ స్టార్టర్ పైపులను దింపి నీటి సమస్యను పరిష్కరించడంతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమలపై గ్రామ ప్రజలే కాక మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## వైభవంగా ఆంజనేయస్వాముల రథోత్సవం

డి.హిరేహళ్ మార్చి 29 ప్రభాతవా ర్త



గొడిసెలపల్లిలో ఊరేగింపుగా తీసుకెళుతున్న ఆంజనేయస్వామి తేరు

శ్రీరామనవమి పండుగ అనంతరం మూడవరోజు భక్తుల కోలాహల మధ్య ఆంజనేయస్వాముల రథోత్సవం పూర్వీధుల్లో అంగరంగ వైభవంగ సాగింది. ఆదివారం డి.హిరేహళ్ మండలం గొడిసెలపల్లి, హోసగుడ్డం గ్రామాల్లో ఆంజనేయ స్వాముల ఉత్సవాలను గ్రామస్థులు, భక్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. వేకువ జామున అర్చకులు స్వామివారి విగ్రహాన్ని జలాభిషేకంతో శుభ్రపరిచి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి ఉత్సవ మూర్తిని ఉత్సవాలకు సిద్ధం చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ఆకు పూజ, పుష్పాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. శ్రీరామనవమి పండుగ మూడవ రోజు శ్రీరామచంద్రుడు భక్తుడైన ఆంజనేయస్వామి ఉత్సవాలను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగ వస్తోంది. ఈ ఉత్సవాలకు మండల పరిధిలోని పలు గ్రామాల భక్తులతో పాటు, సరిహద్దున ఉన్న కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించి రథోత్సవం ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవాలను సర్పంచు మల్లికార్జున, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు తాయప్ప, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని ప్రశాంతంగా జరిగేలా సహకరించారు. రెండు గ్రామాల్లో ఈ స్వామివారి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ ఎస్.ఐ.గురుప్రసాద్ రెడ్డి తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 6వ తరగతి, ఇంటర్మీడియట్ సీట్లకు దరఖాస్తులు చేసుకోండి

గుడిబండ మార్చి 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని కరికెర గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో 202627 సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి, ఇంటర్మీడియట్ సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6వ తరగతి, ఇంటర్మీడియట్ సీట్లకు దరఖాస్తులు చేసుకోవడానికి ఏప్రిల్ 1వ తేదీ చివరి తేదీ అని కావున అర్హులైన ఆసక్తి ఉన్న విద్యార్థులు ఏప్రిల్ 1వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## ఆలయాలు సందర్శించిన రాష్ట్ర సమాచార కమీషనర్ గాజుల ఆదెన్న

**-లక్ష్మినరసింహస్వామి, సూర్యనారాయణస్వామికు ప్రత్యేక పూజలు**



పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి దర్శనానికి విచ్చేసిన సమాచార కమీషనర్ గాజుల ఆదెన్నను స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ గాజుల ఆదెన్న ఆదివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి, బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయాలను సందర్శించారు. కమీషనర్ ఆయా ఆలయాలకు చేరుకోగానే పాలక మండలి, ఆలయ కమిటీ బాధ్యులు పూర్ణకుంభాలతో మేళతాళాల నడుమ ఘన స్వాగతం పలికారు. కమీషనర్ గాజుల ఆదెన్న లక్ష్మినరసింహస్వామి, సూర్యనారాయణస్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించగా షాలువాలుకప్పి ఘనంగా సన్మానించి స్వామివార్ల చిత్రపటాలు, తీర్థప్రసాదాలను అందించారు. ఆయన వెంట తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, వీఆర్వోలు మహేష్, క్రిష్ణకీర్తి, బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ చత్రగుడి చిరంజీవి, సభ్యులు మహేంద్రగౌడ్, చత్రగుడి సుధాకర్, చక్రి, వడ్డే రామాంజినేయులు, బండారు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైభవంగా సీతారాముల కళ్యాణం



సీతారాముల వారి కళ్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

పెనుకొండ మార్చి 29 ప్రభాతవార్త

పెనుకొండ పట్టణంలోని కోట మీద ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేదపండితులు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. సీతారాముల వారి కళ్యాణం తిలకించడానికి పట్టణానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించారు. ప్రసాదములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ దేవాలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, వాలంటీర్లు జాగ్రత్తలు తీసుకున్నారు.

కామ్రేడ్ రంగన్న వర్థంతి సందర్బంగా

## రేపు ఉచిత గుండె వైద్య శిబిరం

**-విలేఖరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి తదితరులు

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత దివంగత కామ్రేడ్ ఛాయాపురం తమ్మినేని రంగన్న 8వ వర్థంతి సందర్బంగా ఈనెల 31వ తేదీన మంగళవారం ఉచిత గుండె, కంటి వైద్య శిబిరాలను ఉరవకొండ పట్టణంలోని గవిమఠ సంస్థానం ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, కామ్రేడ్ రంగన్న తనయుడు తమ్మినేని రాజశేఖర్ (రాజా), పార్టీ తాలుకా కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు తెలిపారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. కిమ్స్ సవేరా ఆసుపత్రిచే ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో జి.ఆర్.బి.యస్, బి.పి, ఇ.సి.జి, 2డి ఎకో పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గుండె నొప్పి/ఛాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలుగటం, ఛాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్ళు వాపురావడం, చమటలు పట్టడం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## సమాచార కమీషనర్ గాజుల ఆదెన్నను కలిసిన రేగటి నాగరాజు



సమాచార కమీషనర్ గాజుల ఆదెన్నను సన్మానిస్తున్న పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ గాజుల ఆదెన్నను పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు ఆదివారం కలిసారు. గాజుల ఆదెన్న ఉరవకొండకు చేరుకొని తన మిత్రుల ఆహ్వానం మేరకు స్థానిక బాలాజీ పిక్చర్ ప్యాలెస్‌కు రాగా మిత్రుడిని కలుసుకున్న రేగటి నాగరాజు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి సమాచార కమీషనర్‌గా నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దండా జయరాములు, దండా కృష్ణప్రసాద్, మోపిడి గోవిందు తదితరులు ఉన్నారు.

## ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రధాని మోదీ మనసులోని మాట

పెనుకొండ మార్చి29 ప్రభాతవార్త.

రాష్ట్ర జిల్లా భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు యువ.మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ ఆధ్వర్యంలో పెనుకొండ పట్టణలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో మంకీ బాత్ నందు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మనసులో మాట(మంకి బాద్ )ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పాఠశాల సిబ్బంది, పాఠశాల విద్యార్థినిలు పాల్గొని వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా130 మంది విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ఏనుముల రామకృష్ణ, అంగడి రామాంజనేయులు, మేకల రవి, హనుమంతు యాదవ్, ముత్యాలమ్మ, సుభద్రమ్మ ,రామాంజనమ్మ, త్రినాథ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

06ATP30_06ATP30.qxd 29-03-2026 PM 10:49 Page 1



## చంద్రబాబు విజన్, లోకేష్ వేగంతో స్వర్ణాంధ్ర సాకారం : కన్వీనర్ శ్రీరాములు

### బ్రహ్మసముద్రంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మార్చి 29 ప్రభాతవార్త

నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ తెదేపా జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో ఆదివారం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు. పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు మండల టీడీపీ శ్రేణులు ఈ వేడుకలను పసుపు పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎన్టీఆర్ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చంద్రబాబు నాయుడు మరింత ఉన్నతంగా తీర్చిదిద్దారు. నేడు మంత్రి నారా లోకేష్ తన ఆధునిక ఆలోచనలతో ఐటీ, పరిశ్రమలను రాష్ట్రానికి రప్పిస్తూ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా దూసుకుపోతున్నారు అని కొనియాడారు. ఒకవైపు చంద్రబాబు అనుభవం, మరోవైపు లోకేష్ వేగం తోడైతేనే అభివృద్ధి సాధ్యమని, అది కేవలం ఈ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకున్న లోకేష్ గారు నేడు ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో సాగుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ అంకె ఓబులేసు, రేషన్ షాప్ డీలర్ వడ్డే వెంకటేష్ గారు, రేషన్ షాప్ డీలర్ కిష్ట, మాజీ ఉప సర్పంచ్ పరమేష్ , స్కూల్ కమిటీ చైర్మన్ గోవిందు, ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి, వార్డ్ మెంబర్ వరలక్ష్మి శివకుమార్, వడ్డే రమేష్, వడ్డే రామాంజనేయులు,వడ్డే శివప్ప, చాకలి చనమల్లప్ప, కాపు రాజు , వడ్డే తిప్పేరుద్ర, పాటిల్ బసప్ప, జి ఎర్రి స్వామి, వడ్డే శ్రీనివాసులు, ఉప్పర వెంకటేశులు, ఎం ప్రభాకర్, ఎం మారెన్న, మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### సీనియర్ న్యాయవాది మల్లారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు



శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

కంబదూరు, మార్చి 29, ప్రభాతవార్త



చికిత్స పొందిన వారికి మందులు అందిస్తున్న సీనియర్ న్యాయవాది మల్లారెడ్డి

కంబదూరు మండల కేంద్రంలోని మండల ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో వివేకానంద మిషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సీనియర్ న్యాయవాది కుందుర్పి మండలం బసాపురం గ్రామ వాస్తవ్యులైన మల్లారెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కంబదూరు మండలంలోని పలు గ్రామాల నుంచి 270 మందికి పైగా ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ముందుగా వైద్యులు బీపీ ,షుగర్ పరీక్షలు చేశారు. వైద్య పరికరాల ద్వారా ఎముకల పనితీరును పరిశీలించి, ఎముకలు, కీళ్ల నొప్పులు సమస్యలు ఉన్నవారికి ఆర్థోపెడిక్ వైద్యులు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రోగులకు పండ్లు మజ్జిగ ప్యాకెట్లు కూడ అందజేశారు. ఈ సందర్భంగా చికిత్స పొందిన రోగులు మాట్లాడుతూ వివేకనంద మిషన్ ట్రస్ట్ వారి సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఎముకుల సమస్యలకు చికిత్స నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వాహకులు మల్లారెడ్డిని, వైద్యులను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. సీనియర్ న్యాయవాది మల్లారెడ్డి మాట్లాడుతూ స్వర్గస్తులైన వీఆర్వో రామలింగారెడ్డి , సతీమణి ప్రమీల తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ వైద్యులు రామిరెడ్డి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్దేశ్వర, ఉపాధ్యాయుడు హనుమంత రాయుడు, డాక్టర్ ఆసియా సూచనల మేరకు ఏఎన్ఎంలు సునీత, సవారమ్మ, మంజుల, ఆశ వర్కర్ కొల్లమ్మ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టికే సాధ్యం

### ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో టిడిపి నాయకులు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు

గుమ్మఘట్ట మార్చి 29 ప్రభాతవార్త

సంక్షేమం అభివృద్ధి తెలుగు దేశం పార్టీతోనే సాధ్యం అవుతుందని మండల కన్వీనర్ కాలువ సన్నన్న పేర్కొన్నారు రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు రాజకీయంలో వాటా రాజ్యాధికారం వైపు అడుగులు వేయడానికి బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతిగా ఎన్టీఆర్ కృషి యనలేనిదని ఆయన పార్టీ ఆవిర్భవించి అన్ని రకాలుగా రాష్ట్ర ప్రజలకు సేవలందించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని తెదేపా పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు పూర్తి అయిందని పేర్కొన్నారు ఆదివారం మండల కేంద్రంలోని బిటిపి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీని తమ భుజస్కందాలపై వేసుకొని అన్ని రకాలుగా సమర్థవంతంగా పార్టీని నడుపుతూ నాలుగు సార్లు తెలుగు దేశం పార్టీని అధికారంలో తీసుకురావడంతో సుపరిపాలన అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కిందని, పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పసుపు జెండా అని ముద్ర వేసుకున్నామని పార్టీ నుండి ప్రజలందరూ సుభిక్షంగా అనేక సేవలు అందించారని వివరించారు జై ఎన్టీఆర్, జై చంద్రబాబు ,జై తెలుగుదేశం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, గిరి మల్లప్ప, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్నకృష్ణ, సదాశివ,బెస్త మూర్తి,సంజీవ,మహిళ నాయకురాలు లావాణ్య,డీలర్ సత్తి, సర్పంచ్ నాగరాజు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించితే చర్యలు తప్పవు

### - రాయదుర్గం రూరల్ సిఐ వెంకట రమణ, ఎస్సై చిన్న రాయుడు



ఆటోలను తనిఖీ చేస్తున్న పోలీసులు

గుమ్మఘట్ట మార్చి 29 ప్రభాతవార్త

పరిమితికి మించి కలెక్షన్ల కోసం ప్రయాణికులు ప్రాణాలతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవని రూరల్ సిఐ వెంకట రమణ సూచించారు శనివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు ఆటోలలో కానీ, ఏదైన వాహనాలలో కానీ ప్రజలు ప్రయాణం చేసేటపుడు సదరు వాహనం కెపాసిటీ కి మించి ప్యాసింజర్స్ ను ఎక్కించుకోరాదు. అలాగే ప్యాసింజర్స్ కూడా ఓవర్ లోడ్ వాహనాలలో ఎక్కకూడదు. అలాగే లగేజి వాహనాలలో అనగా ట్రాక్టర్, లారీ, ఐచర్, లగేజి బులెరో, లాంటి వాహనాల్లో డ్రైవర్ క్లీనర్ తప్ప ఎవరూ ప్రయాణం చేయకూడదని చట్టబద్ధంగా ఏదైనా వాహనాలలో ఎంత మంది ప్రయాణం చేయాలని అనుమతి ఉంటుందో అంత మంది మాత్రమే ప్రయాణం చేయాలి. అలా కాకుండా పరిమితి కి మించి ప్రయానికులను తరలించిన వాహనాలను ఎక్కడ కనబడితే అక్కడే సీజ్ చేసి వాహనం పోలీసులు స్టేషన్ కు తరలిస్తారు. అలాగే ప్రయాణికులు కూడా ఇబ్బంది పడే అవకాశం వుంటుంది. అలాగే అలాంటి వాహనాలలో ప్రయాణం చేసేటపుడు ఏదైనా ప్రమాదం జరిగినా వాహనానికి కానీ మనసులకు కానీ గాయాలు అయినా లేదా మరణం సంభవించిన ఎటువంటి ప్రమాద బీమా వర్తించవు. కాబట్టి దయచేసి ప్రజలు వాహనాల యజమానులు డ్రైవర్ లు గమనించి జాగరూకతతో వాహనాలు నడపాలి. వాహనాలు పక్కన మండలాలు బొమ్మనహాళ్,హిరేహాల్,కణేకలు మండలాల్లో సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు

## ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది

కనేకల్లో మార్చ్ 29 ప్రభాతవార్త



జెండా ఎగరేస్తున్న తెలుగు తమ్ముళ్లు

కనేకల్లు మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆ గ్రామ నాయకులచే పార్టీ జెండా ఎగరవేశారు. కనేకల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల జండా కట్ట వద్ద పట్టణ అధ్యక్షులు అనిల్ చౌదరి క్లస్టర్ ఇంచార్జ్ అనంతరాజులు మాజీ కన్వీనర్ లాలెప్ప ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జెండా ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ అనంతరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆనాడు స్వర్గీయ ఎన్టీ రామారావు పేద బడుగు బలహీన వర్గాల కోసం పార్టీని స్థాపించి ఢిల్లీలో తెలుగువాడి గౌరవాన్ని నిలబెట్టాడన్నారు. ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాష మాజీ కన్వీనర్ సుదర్శన్ మాజీ ఎంపీపీ కవిట్టు మాబు చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ ఆంధ్ర సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు బిజెపి తీర్థం



పార్టీ లోకి ఆహ్వానిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు

కనేకల్లు మార్చ్ 29 ప్రభాతవార్త

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్-2026 లో భాగంగా కనేకల్ మండల శిక్షణ కార్యక్రమం చిక్కనేశ్వర ఫంక్షన్ హాల్‌లో స్థానిక బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా బీజేపీ అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై పలు ముఖ్య అంశాలను సమగ్రంగా వివరించారు. అలాగే కనేకల్ మండలంలో బీజేపీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాల్యం నాగేపల్లి సోల్లాపురం గ్రామం నుండి 20 కుటుంబాలు బిజెపి పార్టీలో చేరారు వారికి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ శాలువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి నాయకులు ముఖ్యఅతులుగా పాల్గొన్నారు జింక వసుంధర దేవి బీమసేన గంగాధర్ సత్యనారాయణ ( ఉపాధ్యక్షులు ) పాల్గొని పలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి , మండల ప్రధాన కార్యదర్శి కె. క్రాంతి కుమార్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నేత్రవతి జిల్లా కార్యదర్శులు నరేంద్ర స్వామి అరుణమ్మ , రాయదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తిమ్మారెడ్డి , మండల ఉపాధ్యక్షుడు నాగరాజు కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు విజయకుమార్ మల్లయ్య చౌదరి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీ పోతప్ప రెడ్డి బీజేవైఎం అధ్యక్షుడు శ్రీ తిప్పరెడ్డి , సీనియర్ నాయకులు శ్రీ ఎర్రిస్వామి రెడ్డి నాగభూషణం హీరోజీ రావు మరియు కార్యకర్తలు నరేంద్ర, అనిల్ కుమార్, బసవరాజు, పెన్నప్ప, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు

డి.హిరేహాళ్ మార్చి 29 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివా హ వేడుకల్లో పాల్గొని నూతనదంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన ఆ సేవా సమితి మీడియ సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులతో కలిసి నాయకుల గంగాధర, హనుమక్క దంపతుల ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణంలోని భం భం స్వామి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ వేదికలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు ఎన్. వన్నూరుస్వామి, లక్ష్మీహారిక లను దీవించి ఆశీర్వదించి ఆశీస్సులు అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు తెలిపారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు సూచించారు. ఈ కార్యక్రమం లో వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, గణేష్,గుండు మేస్త్రి మారెన్న, ఆంజనేయులు,తిప్పేస్వామి,అంజి పాల్గొన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



గుమ్మనూరు ఈశ్వర్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం, బీసీ కాలనీలో టిడిపి పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త

దేశంలో తెలుగువారి ఆత్మగౌరవం కాపాడేందుకు దివంగత ఎన్టి రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని వక్తలు కొనియాడారు. గుత్తి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ఆదివారం టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలా పసుపు జెండా రెపరెపలాడింది. రెండు రూపాయలకు కిలో బియ్యం, డ్వాక్రా సంఘాలు, పక్కా గృహాల పథకాలు ఏర్పాటు చేసిన ఘనత ఎన్టిఆర్‌కే దుక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం పార్టీ సీనియర్ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షుడు బద్రివలి, పార్టీ కన్వీనర్లు ఎంకే చౌదరి, లక్ష్మీరంగయ్య, టిడిపి నాయకులు దిల్కా శీనా, చికెన్ శీనా, రమేష్, బీసీ కాలనీ రామకృష్ణ, డాక్యుమెంట్ రామకృష్ణ, మాబు, పట్టణ కార్యదర్శి సురేంద్రనాథ్‌యాదవ్, సర్పంచు రామలింగయ్య, న్యాయవాది సోమశేఖర్, రియాజ్‌రాజా, పవన్‌కుమార్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుంకన్న, వేణు, ఎస్ఎం బాష, సునీత, సరోజ పాల్గొన్నారు.

## వివాహవేడుకలో ఎంఎల్‌సి శివరామ్, మాజీ ఎమ్మెల్యే మధు



వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ హాజరైన దృశ్యం

గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త

పట్టణంలోని స్పందన ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నూర్ భాషా సంఘం జిల్లా అధ్యక్షుడు వరిగడ్డి షేక్షావలి కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌సి వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా, నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎస్ బాజీ, రాష్ట్ర కార్యదర్శి గంటా నరహరి, వైకాపా సీనియర్ నాయకులు గంగుల భానుమతి, మంజునాథరెడ్డి, హుస్సేన్‌పీరా, గురుప్రసాద్‌యాదవ్, ఎంపిపి మురళీమోహన్‌రెడ్డి, వలిసాహెబ్, నాగరంగప్రసాద్, గ్యాస్ హుసేనప్ప, మల్లయ్యయాదవ్, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ తేలేదని మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త



మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన దృశ్యం

పశ్చిమ ఆసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం లో గ్యాస్ సంక్షోభం నెలకొన్నది విధితమే. ఈ నేపథ్యంలో తన భర్త ఇంటికి వంట కోసం గ్యాస్ సిలిండర్‌ను తీసుకురాలేదని ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మండలంలోని తొండపాడు గ్రామానికి చెందిన హరికృష్ణ అనే వ్యక్తి గ్యాస్ సిలిండర్ కోసం స్థానిక గ్యాస్ ఏజెన్సీ కి వచ్చాడు. అయితే అందుబాటులో లేకపోవడంతో గ్యాస్ సిలిండర్‌ను ఇంటికి తీసుకు వెళ్లలేకపోయాడు. మనస్థాపానికి గురైన అతని భార్య మహాలక్ష్మి ఇంటిలో ఉన్న ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గ్యాస్ లేకపోతే వంట ఎలా చేయాలంటూ ఆవేదనతో ఆమె ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## తెలుగువారి ఆత్మగౌరవం తెలుగుదేశం పార్టీ

వజ్రకరూరు, మార్చి 29 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

తెలుగువారి ఆత్మ గౌరవం తెలుగుదేశం పార్టీ అని మండల నాయకుడు గోనుగుంట్ల నాగేంద్ర అన్నారు. టిడిపి అవిభవ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవం చితికిపోయి అవమానభారంతో తలదించుకున్న సమయంలో నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న పార్టీని స్థాపించాడన్నారు. కర్షక, కార్మిక, పీడిత పేదల పక్షాన నిలబడుతూ వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేసింది. రాజకీయం కొందరి చేతుల్లో కేంద్రీకృతమైనప్పుడు ప్రజలలో చైతన్యం తెచ్చి ఎందరికో రాజకీయ అవకాశాలు కల్పించిన పార్టీ టిడిపి అన్నారు. సామాజిక సాంస్కృతిక రాజకీయ ఆర్థిక రంగాల పురోగతికి పార్టీ ఎనలేని సేవలు చేసిందన్నారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అంటూ నాడు ఎన్టీఆర్ చేతులలో పురుడు పోసుకుని నేడు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో పార్టీ వర్ధిల్లుతుందన్నారు. మహిళలకు ఆస్తి హక్కును కల్పించి, పేదలకు కూడు గూడు అందించిన ఘనత టిడిపికి దక్కుతుందన్నారు. రాష్ట్రం అంధకారంలో పడిన ప్రతిసారి చిరు దివ్వెల మారి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు దస్తగిరి, ఎర్రి స్వామి, మాజీ ఎంపిటిసీ నాగన్న, నాయకులు పెద్దన్న పొన్నూరు స్వామి ప్రశాంత్ రెడ్డి రాధా చౌదరి నజీర్, మనోహర్, తిమ్మప్ప, ఈశ్వరయ్య, రఘు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ లోరూ.16.6 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి



ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం.

పెనుకొండ మార్చి 29 ప్రభాతవార్త

పట్టణం సమీపంలోని మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న 27 ఎకరాల్లో ఆహుడా ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ లేఔట్‌లో మౌలిక వసతుల కల్పన కోసం రూ. 16.6 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి సవిత ఆదివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఆహుడా చైర్మన్ టీ.సి. వరుణ్ , ఆర్డీవో ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజలకు అండ తెలుగుదేశం జండా..!

### - ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం
### -పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలను ఆహ్వానించి ఘన సన్మానం



ఉరవకొండలో టీడీపీ కార్యాలయంలో పార్టీ జండా ఆవిష్కరణ దృశ్యం

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

అన్నివర్గాల ప్రజలకు అండ తెలుగుదేశం పార్టీ జండా అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత స్వవం ఘనంగా జరిగింది. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జండాను ఎగురవేసిన అనంతరం పార్టీ నాయకులు, కారకర్తలు పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం దప్పువాయిద్యాల నడుమ ఎన్టీఆర్ చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో తెలుగుదేశం పార్టీను ఎన్టీఆర్ 1982 మార్చి 29న స్థాపించారని కేవలం 9 నెలల్లోనే రాష్ట్రంలో అధికారంను కైవసం చేసుకొని చరిత్ర సృష్టించారన్నారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలను షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఎన్.విజయభాస్కర్, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, పార్టీ మండల కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షుడు మాదినేని రామాంజినేయులు, ఏఎంసీ మాజీ ఛైర్మెన్ దేవినేని పురుషోత్తం, మాజీ ఎంపీపీలు వి.సుంకరత్నమ్మ, కె.జె.కుళ్లాయప్ప, సి.నాగేశ్వరరావు, నాయకులు నెట్టం రాంబాబు, యర్రగుంట్ల వెంకటేశులు, యేళ్ల తిమ్మప్ప, నెరమెట్ల శ్రీధర్‌రెడ్డి, ఇంద్రావతి ఓబులేసు, యం.రామాంజినేయులు, యం.వరప్రసాద్, బొక్కసం రాజశేఖర్, బోయ రామాంజినేయులు, ప్రభాకర్, వడ్డే లాలుస్వామి, బి.గోపాల్, ఎం.సి.మారెన్న, ఎం.పెద్దన్న, శంకర సుదర్శన్, ఈడిగ విశ్వనాథ్, శ్రీనివాసులు, గంగాధర్, రహంతుల్లా, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార కమీషనర్ గాజుల ఆదెన్నకు ఘన సన్మానం

### -1984-85 సం॥ ఎస్.కె.హైస్కూల్ 10వ తరగతి మిత్ర బృందంచే అభినందన సభ



సమాచార కమీషనర్ గాజుల ఆదెన్న దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషనర్ గాజుల ఆదెన్నను ఆయన మిత్ర బృందం సన్మానించింది. పట్టణంలోని ఆయన చదువుకున్న ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1984-85 ఏడాది 10వ తరగతి చదివిన ఆయన మిత్ర బృందంచే ఆత్మీయ అభినందన సభ అట్టహాసంగా జరి గింది. కమీషనర్ గాజుల ఆదెన్న ఉదయం ఉరవకొండ పట్టణానికి చేరుకోగా మిత్ర బృందం దప్పు వాయిద్యాల నడుమ బాణాసంచా పేల్చుతూ ఘన స్వాగతం పలికింది. స్థానిక పాఠశాల నుండి ప్రధాన వీధిలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించిన అనంతరం గాజుల ఆదెన్న దంపతులను షాలువాలు కప్పి గజమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మిత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ గాజుల ఆదెన్న న్యాయవాద వృత్తిని చేపట్టి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని రాష్ట్ర ప్రభుత్వంచే కీలకమైన సమాచార కమీషనర్‌గా నియమితులవ్వడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆయన ప్రస్థానం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని కొని యాడారు. సన్మాన గ్రహీత కమీషనర్ గాజుల ఆదెన్న మాట్లాడుతూ పదుల సంవత్సరాల తరువాత చదువుకున్న పాఠశాల వేదికగా మిత్రులను కలుసుకొని వారిచే సన్మానం పొంది అభినందనలు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ డా॥కె.కె.ప్రసాద్, మిత్ర బృందం పాల్గొన్నారు.

## పశుగ్రాసం కాలిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - సీపీఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప



కాలిపోయిన పశుగ్రాసాన్ని పరిశీలిస్తున్న ఓ.నల్లప్ప తదితరులు

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

పశుగ్రాసం మొత్తం అగ్నికు ఆహుతై నష్టపోయిన రైతులను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప డిమాండ్ చేశారు. ఈనెల 27వ తేదీన విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయిన పశుగ్రాసాన్ని ఆదివారం ఆయన పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.కృష్ణమూర్తి, ఉరవకొండ ప్రాంతీయ కార్యదర్శి ఎ.రంగారెడ్డి తదితరులతో కలిసి పరిశీలించి బాధిత రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ గ్రామానికి చెందిన 23 మంది రైతులకు చెందిన పశుగ్రాసం అగ్నిప్రమాదంలో కాలిపోవడంతో 20 లక్షల రూపాయలకుపైగా ఆస్తినష్టం జరిగిందన్నారు. ఒక్కో రైతు 80వేల రూపాయల వరకు నష్టపోయారని ఎద్దు కూడా మంటల్లో కాలిపోయిందన్నారు. ఇంత పెద్దఎత్తున ఆస్తినష్టం సంభవించినా ప్రభుత్వం నుండి సరైన స్పందన లేకపోవడం దారుణమన్నారు. రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. నష్టపోయిన బాధిత రైతులకు వెంటనే లక్ష రూపాయల వంతున పరిహారం అందించి పశుగ్రాసాన్ని ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిప్రమాదాలు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వంలో కదలిక లేకపోతే బాధిత రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఓ.నల్లప్ప స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ విడపనకల్లు మండల నాయకులు తిమ్మయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వద్ద బంగారు ఆభరణం చోరీ

గుత్తి, మార్చి 29 ప్రభాతవార్త

గుత్తి నుండి గుంతకల్లుకు ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ మెడలోని 3 తులాల బంగారు నెక్లెస్ చోరీకి గురైంది. వివరాలు ఇలా వున్నాయి. బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామానికి చెందిన గౌతమి అనే మహిళ గుత్తిలోని సునామ జకినీమాత ఆలయంలో పూజల కోసం వచ్చింది. తిరుగు ప్రయాణంలో ఆమె స్వగ్రామానికి బస్సులో వెళుతుండగా గుర్తుతెలియని అగంతకులు ఆమె మెడలోని బంగారు ఆభరణాన్ని తస్కరించారు. నిద్ర నుండి మేలుకొన్న ఆమె తన మెడలోని బంగారు ఆభరణం చోరీకి గురైందని పోలీసులకు ఆశ్రయించింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

08ATP30_08ATP30.qxd 29-03-2026 PM 10:47 Page 1



## వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్‌పై అభియోగాలు..!

**-స్పీకర్ సహా సీనియర్ మంత్రుల మాటలను ప్రజలు అసహ్యించుకొంటున్నారు**
**-వికేంద్రీకరణతో రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధే వైఎస్సార్‌సీపీ సిద్ధాంతం**
**-విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్‌పై అభియోగాలు మోపుతున్నారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ అమరావతికి చట్టబద్ధతకై తీర్మాణం చేయడానికంటూ శనివారం ప్రత్యేక అసెంబ్లీను ఏర్పాటు చేసి సీఎం చంద్రబాబుతోపాటు స్పీకర్, సీనియర్ మంత్రులు జగన్ గూర్చి మాట్లాడిన మాటలను విన్న రాష్ట్ర ప్రజలకు అసహ్యించుకొంటున్నారన్నారు. అమరావతికు చట్టబద్ధత పేరుతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం కంటే మొన్న జరిగిన బడ్జెట్ సమావేశాల్లోనే అమరావతి రాజధాని తీర్మాణం పెట్టి ఉండవచ్చున్నారు. శాసన మండలి తీర్మాణం లేకుండా అసెంబ్లీలో తీర్మాణంకు ప్రత్యేకత ఏమీ లేదన్నారు. ప్రత్యేక అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యే చంద్రబాబును పొగడ్తలతో ముంచెత్తి అన్నింటికీ తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి జగనే బాధ్యుడని చెప్పించడానికే ప్రాధాన్యతనిచ్చారన్నారు. అమరావతిలో రాజధానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు సార్లు శంకుస్థాపక చేశారని అయితే రీ ఆర్గనైజేషన్ యాక్టుకు పార్లమెంటులో చిన్న సవరణచేసి రాజధానిపై చట్టం చేయించలేదన్నారు. రాష్ట్ర విడిపోయిన తరువాత 10 సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్‌ను వదిలేసి చంద్రబాబు ఎందుకు వచ్చేశాడో కూడా అసెంబ్లీలో చెప్పి ఉంటే బాగుండేదన్నారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కొని అక్కడి నుంచి రాత్రికి రాత్రే మూటముల్లి సర్ధుకొని ఆస్తులను వదులుకొని వచ్చి నేడు నీతులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక అసెంబ్లీలో రాజధానిని ఎప్పుడు పూర్తి చేస్తాం, ఎంతభూమి కావాలి, రైతులకు పరిహారం ఎప్పుడిస్తారు, ప్లాట్లు ఎప్పుడు కేటాయిస్తారో చర్చ జరిగి ఉండాల్సిందన్నారు. అమరావతికు భూములిచ్చిన రైతులకు జగన్ 50వేల ప్లాట్లు ఇస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని వాపోయారు. అమరావతిలో అన్ని తాత్కాలిక భవనాలు నిర్మించి అమరావతిని తాత్కాలిక రాజధానిగా మార్చింది చంద్రబాబేనని తెలంగాణలో కేసీఆర్ నిర్ణీత సమయంలో సచివాయం నిర్మించారని అలా చంద్రబాబు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రాజధాని పేరుతో ఇప్పటికే 50వేల కోట్ల రూపాయలు అప్పులు చేశారని 2 లక్షల కోట్లతో రాజధాని నిర్మిస్తామంటున్నారని అంత డబ్బు మళ్లీ అప్పు చేయడమే చంద్రబాబు ఉద్దేశమన్నారు. విభజన చట్టాన్ని అమలు చేయడానికి అసెంబ్లీ ఎందుకు చర్చించలేదని ఖుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ, దుగ్గరాజపట్నం పోర్టు, పోలవరం పూర్తి ఇతరత్రా వాటి గూర్చి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. అమరావతికు భూములిచ్చిన రైతులకు న్యాయం చేయకుండా రియల్టర్లకు లబ్ది చేకూర్చడానికి చంద్రబాబు యత్నిస్తున్నారన్నారు. నాడు, నేడు అభివృద్ధి వికేంద్రీకరణే వైఎస్సార్‌సీపీ సిద్ధాంతమని ఇటు రాయలసీమ అటు ఉత్తరా ంధ్రను అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.బసవరాజు, జిల్లా అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, నాయకులు ఈశ్వర్‌బాబు, ఆమిద్యాల రాజేష్, వేమన్న, ఆరే రాజశేఖర్, రమేష్, విక్కీ, మహానంది తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఉరవకొండలో మల్లేశ్వరస్వామి బ్రహోత్సవాలు

**-ఏప్రిల్ 1న భ్రమరాంబ మల్లేశ్వరస్వామివార్ల కళ్యాణోత్సవం**
**-2న సాయంత్రం 5.15 గంటలకు స్వామివారి బ్రహ్మ రథోత్సవం**



ఉరవకొండలోని పురాతన మల్లేశ్వరస్వామి ఆలయం





మల్లేశ్వరస్వామి మూలవిరాట్, ముస్తాబవుతున్న బ్రహ్మరథం

ఉరవకొండ, మార్చి 29 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని చోళరాజుల కాలంలో నిర్మించినట్లు చెప్పబడే పురాతన మల్లేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం చైత్రమాస శుద్ధ త్రయోదశి ఈనెల 31వ తేదీ మంగళవారం నుండి ఏప్రిల్ 4వ తేది బహుళ విదియ శనివారం వరకు జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. ఆలయ అర్చకులు కొల్లి బసవరాజుస్వామి, కొల్లి హంపయ్యస్వామి ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 31న త్రయోదశి మంగళవారం ఉదయం సుప్రభాతసేవ మొదలు రుద్రాభిషేకం, గంగపూజ, యాగశాల ప్రవేశం, గణపతిపూజ, ధ్వజారోహణం, అంకురార్పణ, మండపరాధన, మంగళహారతి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఏప్రిల్ 1న చతుర్ధశి బుధవారం ఉదయం రుద్రాభిషేకం, మండపపునఃపూజ, గంగపూజ అనంతరం అభిజిత్ లగ్నం 11:45 గంటలకు భ్రమరాంబ మల్లేశ్వరస్వామివార్ల కళ్యాణ మహోత్సవం, మధ్యాన్నం గణారాధన, రాత్రి బసవేశ్వర (నంది) వాహనోత్సవం జరుగనుంది. 2న పౌర్ణమి గురువారం ఉదయం రుద్రాభిషేకం, సాయంత్రం 5.15 గంటలకు మల్లేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం, రాత్రి అక్కమహాదేవి జన్మదిన కార్యక్రమాలు జరుగుతాయని కమిటీ తెలిపింది. 3న పాడ్యమి శుక్రవారం రాత్రి 7.30 గంటలకు లంకాదహనం, 4న విదియ శనివారం ఉదయం రుద్రాభిషేకం, ధ్వజా అవరోహణం, సాయంత్రం కంకణ విసర్జన, విజయ వసంతోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

**ఆలయ పూర్వ చరిత్ర:** పట్టణంలోని స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయంలోని లింగం బాల మల్లికార్జునస్వామిగా ప్రజల నుండి పూజలు అందుకుంటోంది. పూర్వం ఉరగాద్రిగా పిలువబడిన ఈ ప్రాంతానికి చెందిన బుద్ధి మాంద్యంగల కొల్లి వంశీయుడైన ఒక బాలుడు దుర్భర దారిద్ర్యంతో ఆదరించేవారులేక సంచరించేవాడని పూర్వీకుల కథనం. శ్రీశైల మల్లికార్జునుడిని దర్శించడానికి వెళుతున్న యాత్రికుల బృందం తమతోపాటుగా ఈ బాలున్ని శ్రీశైలం తీసుకెళుతుండగా అస్వస్థతకు గురికాగా ఎన్నో కష్టాలుఓర్చి శ్రీశైలం చేర్చి తిరుగు ప్రయాణంలో ఆ బాలున్ని మరిపించి ఆలయ గర్భగుడిలో వదిలి వచ్చేసినట్లు చెబుతారు. దీంతో దుఖితుడైన బాలుడు అమాయకంగా స్వామివారిని తమ గ్రామం చేర్చాలని పట్టుబట్టగా మల్లికార్జునస్వామి బాలరూపంలో స్థానిక ఉరగాద్రికి చేర్చినట్లు చెబుతారు. స్వామివారి దర్శన స్పర్శ భాగ్యాలతో జ్ఞానం పొందిన ఆ బాలుడు స్వామివారి తిరుగు ప్రయాణానికి భోజనంతోపాటు తన తల్లిదండ్రులను తీసుకొస్తాననివెళ్లి తమవారితో రాగా అంతదాకా ఊరికి ఉత్తరానున్న చెన్నమల్లప్ప కొండ గుట్టపై కూర్చొనిఉన్న స్వామివారు అందరూ చూస్తుండగానే లింగ రూపం దాల్చినట్లు చెబుతారు. కోరిన వరాలను ఇచ్చే స్వామిగా ప్రజలు భావించడంతో చోళరాజులు దేవాలయాన్ని నిర్మించినట్లు కథనం.

## ఎన్నాళ్ళకెన్నాళ్ళకు...

- రూ.49 లక్షలతో సీసీ రోడ్డు -ఎమ్మెల్యే బాలకృష్ణ కృషి
-2 దశాబ్దాల నిరీక్షణకు తెర



పిటిఆర్ కాలనీలో సీసీ రోడ్డు వేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, మార్చి 29 ప్రభాతవార్త

సీసీ రోడ్డు ఏర్పాటుకు రెండు దశాబ్దాలుగా నిరీక్షించిన పిటిఆర్ కాలనీవాసుల ఆశ నెరవేసింది. ఎమ్మెల్యే బాలకృష్ణ కృషితో స్థానిక టిడిపి నాయకులు నాగరాజుయాదవ్ సీసీ రోడ్డు సమస్య అధిష్టానానికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలు మేరకు 49 లక్షల రూపాయల వ్యయంతో ఆదివారం సీసీ రోడ్డు పనులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సీసీ రోడ్డు ఏర్పాటుతో పిటిఆర్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి సీసీ రోడ్డు కోసం అర్జీలు ఇచ్చిన సమస్యను ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి సహకరించిన టీడీపీ నాయకుడు నాగరాజుయాదవ్‌కు కాలనీ వాసులు తమ వంతుగా కృతజ్ఞతలు తెలిపారు. ఎస్.ఎస్.మహల్ వెనుక నుండి 544ఇ రహదారికి లింక్ రోడ్డు వేస్తే పెక్కాలచెరువు కింద మాగాణి భూములు సాగు చేసే రైతులకు, ప్రజలకు, ముఖ్యంగా హైవేలో ఉన్న శ్మశానవాటికకు రోడ్డు ఉపయోగపడుతుందని, రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా తెలుగుదేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం

లేపాక్షి, మార్చి 29 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక, అణగారిన వర్గాల ఆశాదీపం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను లేపాక్షి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అన్న పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త అహర్నిశలు శ్రమించాలని పిలుపునిచ్చారు. నాయకులు వస్తుంటారు, పోతుంటారని పార్టీని నమ్ముకుని కష్టపడే కార్యకర్తలను అధిష్టానం ఎల్లవేళలా కాపాడుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పసుపు జెండా అడుగుజాడల్లో నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి టూరిజం డైరెక్టర్ జయప్ప, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షులు గోవింద్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, తెలుగుయువత ఎన్.బి.కె. మూర్తి, ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి, నాయకులు ప్రకాష్, మంజు, వీరశేఖర్, చంద్రశేఖర్, అంగడి అంజి, గంగిరెడ్డి, అనిల్, హరీష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా "హాయగ్రీవ ఎన్‌క్లేవ్" ప్రారంభోత్సవం



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, మార్చి 29 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని పి.సడ్లపల్లి గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హాయగ్రీవ ఎన్‌క్లేవ్" లేఅవుట్ ఆదివారం వేదమంత్రోచ్చారణల నడుమ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. పరిగి దివ్య డెవలపర్స్ యాజమాన్యం, దివ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నాయకులు అడ్వకేట్ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, సీనియర్ నాయకులు మేడికుర్తి హరి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో, వినియోగదారుల నమ్మకమే పెట్టుబడిగా ఈ లేఅవుట్‌ను తీర్చిదిద్దడం శుభపరిణామమని కొనియాడారు. అనంతపురం – హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (అహుడా) అనుమతులతో అన్ని రకాల ప్రమాణాలతో ఈ లేఅవుట్‌ను డిజైన్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి హిందూపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది ప్రజలు, రాజకీయనాయకులు తరలివచ్చి లేఅవుట్‌ను సందర్శించారు.

## క్రిమిసంహారక మందుల పిచికారితో పట్టుపురుగులు మృతి

**-రూ.1.50 లక్షలు నష్టపోయిన కౌలు రైతు నరసింహమూర్తి, భూ యజమాని గోపాలకృష్ణ**



పట్టుపురుగులు మృతి చెందిన దృశ్యాలు

లేపాక్షి, మార్చి 29 ప్రభాతవార్త

లేపాక్షి మండల పరిధిలోని చోళసముద్రం గ్రామ సమీపంలో మొక్కజొన్నకు డ్రోన్ ద్వారా క్రిమిసంహారక మందులు పిచికారి చేస్తున్న సమయంలో పక్కనే ఉన్న మల్బరీ షెడ్డుల్లోని పట్టుపురుగులు చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. చోళసముద్రం గ్రామానికి చెందిన కౌలు రైతు నరసింహామూర్తి, భూ యజమాని గోపాలకృష్ణకు 1.50 లక్షల నష్టం వచ్చినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

పక్క పొలంలో డ్రోన్ ద్వారా క్రిమిసంహారకమందు పిచికారి చేసేటప్పుడు కనీసం మల్బరీ రైతుకు సమాచారం ఇవ్వకుండా పిచికారి చేయడంతో మల్బరీ పురుగులపై ఆ మందు పడడంతో మొత్తం పంట నష్టపోయారు. 20 రోజులు ముగిశాయి మరో నాలుగు రోజుల్లో చంద్రికల్లోకి పట్టుపురుగులను ఉంచి గూళ్ళల్లే సమయానికి ఇలా జరగడంతో రైతులు కన్నీటి పర్వతమయ్యారు. తిరిగి పంట పెట్టుకోవాలంటే ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని రైతులు పేర్కొంటున్నారు. నష్టపోయిన రైతులకు పట్టు పరిశ్రమ శాఖ నష్టపరిహారం చెల్లించాలని రైతులు పేర్కొంటున్నారు.

## పాములరాయిలో ఘనంగా టిడిపి 44 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





టిడిపి ఆవిర్భావా దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం సోమల దొడ్డి పంచాయతీ పాము రాయి లో సోమల దొడ్డి ఎంపీటీసీ లక్ష్మీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో రాచనాపల్లి పిఎసి చైర్మన్ రఘు, టిడిపి నాయకులు రామ్మోహన్, శ్రీనివాసులు, స్టోర్,డీలర్,శీనా, సాయినాథ్, రామకృష్ణ, సుబ్బారావు,కే వి బాబు, టీడీపీకార్యకర్తలతో కలసి ఎంపీటీసీ లక్ష్మి విశ్వనాథ్ టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్టీ రామారావు, పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించి అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి ,కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి నే టికి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం కార్యక్రమంను నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తాం.

**టిడిపి 44 ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో టీడీపీ నాయకులు.**



టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా సీనియర్ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త

కీర్తిశేషులు ఏన్ టి రామారావు ఆశయాలను కొనసాగిస్తామని రాచానపల్లి ఎంపీటీసీ కృష్ణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దెల మంజునాథ్, యాదవ సంఘం అధ్యక్షులు బిల్లా నాగరాజు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పూత్త ఎర్రి స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుల్లెట్ రఫీ తెలిపారు. ఆదివారం అనంత రూరల్ మండలం సిండికేట్ నగర్ లో టీడీపీకార్యకర్తలతో కలసి టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్టీ రామారావు, పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి,కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి నే టికి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ 45 వ ఆవిర్భావం దినోత్సవం కార్యక్రమంను నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిద్దాం అన్నారు. అనంతరం గ్రామంలోని సీనియర్ నాయకులను వారు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచానపల్లిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



రాచానపల్లిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మండల నాయకులు దుర్గం రవి ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్టీ రామారావు, పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి, కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి నే టికి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం కార్యక్రమంను నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తుపాకుల శంకరయ్య,ఓబులపలతి, స్టోర్ డీలర్ ఆదినారాయణ, హుస్సేన్ ఈశ్వర్ రెడ్డి నాగరాజు,శీనా, బాలు, అది,సుబ్బరాయుడు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిండికేట్ నగర్‌లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఏ రాచన పల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లో మండల కన్వీనర్ జింకసూర్యనారాయణ స్థానికనాయకులు,కార్యకర్తలతో కలిసి టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎన్టీ రామారావు, పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జింకసూర్యనారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి నేటికి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం కార్యక్రమంను నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించకోవడం జరిగిందన్నారు.ఏ కార్యక్రమంలో సిండికేట్ నగర్ సీనియర్ నాయకులు బండి ఈశ్వరయ్య,ఆంజనేయులు, అల్లీపీరా,రాజేష్, జింక కుమార్ బాబు, రామాంజనేయులు, ఓబులేసు, లక్ష్మీనారాయణ, డీలర్ కుల్లాయప్ప, శివ, సర్దనప్ప,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుతోటపల్లిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఆకుతోట పల్లి పంచాయతీ లో మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఎన్టీ రామారావు, పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పార్టీ జెండాను ఎగరవేసి, కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి నే టికి 44 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం కార్యక్రమంను నాయకులు కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అనంతరం గ్రామంలోని సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆశ్రయ ట్రస్ట్ 6వ వార్షికోత్సవ వేడుకలు




యోగ గురువు ఎం.బి.మహేష్ బాబును సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మార్చి 29 ప్రభాతవార్త

లేపాక్షి పట్టణంలో ఆశ్రయ సేవా ట్రస్ట్ 6 వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు ఆర్.నళినాక్షి, ఆర్.శివకుమార్ ఆధ్వర్యంలో వివాహమై 50 ఏళ్లు నిండిన దంపతులకు మరియు 90 ఏళ్లు నిండిన వారికి సేవ ,యోగ, కళా రంగం వివిధ రకాల సేవ చేసినవారికి సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా యోగ గురువు ఎం.బి.మహేష్ బాబుకి సన్మాన కార్యక్రమం జరిగినది ఈ సందర్భంగా కార్యక్రమానికి ఎందరో ప్రముఖులు గురువులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా స్టేట్ కోఆర్డినేటర్ మమత, శ్రీనివాస్ రెడ్డిని కూడా సన్మానించడం జరిగినది.

## మైత్రి కూటమి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు

అమరాపురం మార్చి 29 ప్రభాతవార్త



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణం నందు ఆదివారం అమరాపురం వైద్య ఆరోగ్య మైత్రికుటమి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరానికి డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్ మరియు డాక్టర్ బసవరాజ్ తదితరులు పాల్గొని విచ్చేసిన రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో విచ్చేసిన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇందులో దాదాపు 150 మంది దాకా వివిధ రోగాలతో బాధపడుతున్న మండలానికి సంబంధించిన మరియు సమీప కర్ణాటక ప్రాంతానికి సంబంధించిన రోగులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యమైత్రి కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజ్, శ్రీనివాస్ మూర్తి, రమేష్, మెడికల్ అజయ్, చిత్రదుర్గ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో సంబరాలు



ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు



జెండా ఆవిష్కరణ చేపడుతున్న మండల కన్వీనర్

గోరంట్ల, మార్చి 29 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలుగుదేశం పార్టీ స్థాపనతోనే తెలుగు వారి ఆత్మగౌరవం ప్రపంచ దేశాలకు వ్యాపించిందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేసి ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి పార్టీ శ్రేణులు మధ్య సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, నిమ్మల శ్రీధర్, నారా లోకేష్ యువదళం వ్యవస్థాపకులు పచ్చ అశోక్, సుబ్బారెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచు సరోజ నాగేనాయక్, సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, శంకర్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, జయరాం, వృషభ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్రనాయక్, చాంద్‌బాషా, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, అమర్, పసుపులేటి శ్రీనివాసులు, బూదిలి పంచాయతీ ఇన్‌చార్జ్ ప్రభుశంకర్, కురుబ మహేంద్ర, సింగిరెడ్డిపల్లి శ్రీకాంత్, కమ్మవారిపల్లి వెంకటేష్, బూదిలి బ్రహ్మాచారి, కుమార్, మాజీ ఎంపిటిసి గంగాధర, పవిత్ర, శ్రీశైలం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువ ఉంచిన ఇసుక డంపు

డి.హిరేహళ్ మార్చి 29 ప్రభాతవార్త

అక్రమంగ నిలువ ఉంచిన ఇసుక డంపు, ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి తెలిపారు.

ఆదివారం డి.హిరేహళ్ గ్రామ శివారులో అక్రమంగా నిలవవించిన మూడు ట్రాక్టర్ల ఇసుకను, సిద్దాపురం కు చెందిన ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. అక్రమంగ ఇసుక సిద్దాపురం మీదుగ కర్ణాటక ప్రాంతాలకు తరలిస్తున్న ట్రాక్టర్ ను మండల పరిధిలోని ఓబులాపురం సమీపంలో పట్టుకునే సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

30-3pg10exHMNWJQEBV.qxd:30-3pg10exHMNWJQEBV.qxd 30/03/26 12:00 AM Page 1



# ఛేజింగ్‌లో చెలరేగిన రోహిత్, రికల్టన్

## ముంబై బోణీ




***ఛేజింగ్‌లో రోకో అదరగొడుతోంది. ఐపీఎల్ తొలి రోజు విరాట్ కోహ్లీ చెలరేగి ఆడితే... రెండో రోజు కోల్‌కతా నైట్ రైడర్స్‌పై రోహిత్ శర్మ పూనకం వచ్చినట్లే బ్యాట్‌తో ఊగిపోయాడు. రికల్టన్ కూడా తోడవడంతో 221 పరుగుల లక్ష్యం కూడా వీరి ముందు చిన్నబోయింది. 148 పరుగుల ఫ్లయింగ్ స్టార్ట్‌తో కేకేఆర్ బౌలర్లను కుమ్మేశారు. దీంతో ముంబై ఇండియన్స్ ఐపీఎల్‌లో గ్రాండ్‌గా బోణీ చేసింది.***

**ముంబై:** వాంఖడే వేదికగా జరిగిన ఐపీఎల్ రెండో మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ దుమ్మురేపింది. సొంతగడ్డపై జరిగిన మ్యాచ్‌లో 221 పరుగుల లక్ష్యాన్ని మరో5బంతులు మిగిలి ఉండగానే 4వికెట్లు కోల్పోయి అందుకుంది. ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ(38 బంతుల్లో 78), రికల్టన్(43 బంతుల్లో 81) చెలరేగి ఆడారు. ఇద్దరూ సిక్స్‌ల వర్షం కురిపించారు. రోహిత్ శర్మ 6 సిక్స్‌లు, రియల్టన్8 సిక్స్‌లు మొత్తం 14 సిక్స్‌లు బాదారు. ఇన్నింగ్స్ రెండో ఓవర్లో మూడు సిక్స్‌లు, మూడో ఓవర్లో 2 సిక్స్‌లు, వరుణ్ ఓవర్లో 4,6,4, కార్తిక్ ఓవర్లో 2 సిక్స్‌లు... ఇలా పవర్ ప్లేలోనే 80 రన్స్ చేశారు. 12 ఓవర్లోనే 148 రన్స్ అందించారు.

కేకేఆర్‌తో మ్యాచ్ అంటేనే పూనకం వచ్చినట్లు ఊగిపోయే హిట్‌మ్యాన్, మరోసారి అదే తరహా ప్రదర్శనతో రెచ్చిపోయి ఐపీఎల్ చరిత్రలో ఈ ఫ్రాంచైజీపై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌కు ముందు వరకు ఈ రికార్డు డేవిడ్ వార్నర్ (1093 పరుగులు) పేరిట ఉండేది. ఈ మ్యాచ్‌లో రోహిత్ కేవలం 23 బంతుల హాఫ్ సెంచరీ సాధించాడు. ఐపీఎల్‌లో ఇదే రోహిత్‌కు ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ, అంతకుముందు 2015 ఎడిషన్‌లో సీఎస్‌కేపై 25 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో రోహిత్ ఐపీఎల్‌లో మరో మైలురాయి అందుకున్నాడు. ఈ హాఫ్ సెంచరీ రోహిత్‌కు ఐపీఎల్‌లో 50వది.

అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. అజింక్యా రహానే కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కేకేఆర్‌కు మెరుపు ఆరంభాన్ని అందించాడు. కేవలం 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన అతను.. మొత్తంగా 40 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 67 పరుగులు సాధించాడు. రహానేకు జతగా మరో ఓపెనర్ ఫిన్ అలెన్ కూడా చెలరేగిపోయాడు. కేవలం 17 బంతుల్లోనే 6 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 37 పరుగులు చేశాడు. తొలి వికెట్‌కు 69 రన్స్ అందించారు. అలెన్ ఔటయ్యాక వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన గ్రీన్.. 10 బంతుల్లో బౌండరీ, సిక్సర్ సాయంతో 18 పరుగులు చేసి ఔటయ్యాడు.

గ్రీన్ ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన రఘువంశీ ఆరంభంలో కాస్త నిదానంగా ఆడినా, ఆ తర్వాత బ్యాట్ ఝులిపించాడు. 29 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 51 పరుగులు చేసి ఔటయ్యాడు. రఘువంశీ మెరుపుల కారణంగానే కేకేఆర్ 200 పరుగుల మార్కును దాటగలిగింది. వైస్ కెప్టెన్ రింకూ కూడా 21 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 33 పరుగులతో అజేయంగా నిలిచాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ మూడు వికెట్లు, హార్దిక్ పాండ్యా ఓ వికెట్ తీశాడు.








# చెన్నై, రాజస్థాన్‌లో బోణీ ఎవరిదో?

**గౌహతి:** ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నేడు మరో ఆసక్తికర పోరు జరగనుంది. గౌహతి వేదికగా అయిదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ... రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఇరు జట్లలోనే హార్డ్ హిట్టర్లు ఉండడంతో ఈ మ్యాచ్ లోనూ పరుగుల వరద ఖాయం.

గత సీజన్‌లో ఈ రెండు జట్లు కూడా పేలవ ప్రదర్శనతో లీగ్ స్టేజ్ లోనే నిష్క్రమించాయి. ఈ సారి భారీ అంచనాలతో బరిలోకి దిగుతున్నాయి. ఎంఎస్ ధోనీ గాయం సీఎస్‌కేకు లోటుగా మారిగా, సంజూ శాంసన్ చెన్నై జట్టులోకి రావడం అనుకూలంగా మారింది. టీ ట్వంటీ ప్రపంచకప్ నాకౌట్ స్టేజ్‌లో దుమ్మురేపి టీమిండియాకు కప్ అందించిన సంజూ శాంసన్... అదే ఊపును ఐపీఎల్‌లోనూ కొనసాగించడంపై దృష్టి సారించాడు. చెన్నై ఈసారి యువ ఆటగాళ్లపై ఎక్కువ ఆశలు పెట్టుకుంది. ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్ కొత్త ఉత్సాహాన్ని తీసుకురాగా, శివమ్ దూబేతో పాటు ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మలు మ్యాచ్ ఫినిషర్లుగా ఉన్నారు. రుతురాజ్ గైక్వాడ్ నాయకత్వంకు తోడు సంజు శాంసన్ బహుముఖ ప్రజ్ఞ జట్టుకు సమతుల్యతను చేకూరుస్తాయి. అయితే, పిక్క కండరాల గాయం కారణంగా జట్టుకు దూరమైన ఎం.ఎస్. ధోనీ లేకుండానే ఈ మ్యాచ్ జరగనుంది ఇది జట్టుకు ఆరంభంలోనే ఎదురైన ఒక ఎదురు దెబ్బ. బౌలింగ్‌లోనూ చెన్నై పటిష్టంగా ఉంది.

రాజస్థాన్ జట్టు ఓపెనింగ్ జోడీ రాణిస్తే దానికి తిరుగుండదు. యశస్వి జైస్వాల్‌తో కలిసి యంగ్ డైనమైట్ వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్ ఓపెన్ చేస్తారు. వీరిద్దరు ఫ్లయింగ్ స్టార్ట్ ఇస్తే భారీ స్కోరు ఖాయం. గత సీజన్‌లో ఇబ్బందిపడిన మిడిల్‌ఆర్డర్‌లో ఇప్పుడు రవీంద్ర జడేజా రాకతో బలోపేతమైంది. దీనికి తోడు షిమ్రాన్ హెట్మైర్, ధ్రువ్ జూరెల్ రాణించాల్సి ఉంటుంది. బౌలింగ్ లో జోఫ్రా ఆర్చర్‌తో పాటు అనుభవజ్ఞుడైన సందీప్ శర్మ రూపంలో పేస్ అటాక్ ఉంది. రవి బిష్ణోయ్ చేరిక స్పిన్ బౌలింగ్ విభాగానికి వైవిధ్యాన్ని చేకూర్చింది. రెండు జట్లు తలపడినపుడు చెన్నై పైచేయిగా ఉంది.

**రెండు జట్ల వివరాలు**

**రాజస్థాన్ రాయల్స్ తుది జట్టు(అంచనా):** యశస్వి జైశ్వాల్, వైభవ్ సూర్యవంశీ, ప్రిటోరియస్, రియాన్ పరాగ్(కెప్టెన్), షిమ్రాన్ హెట్మైర్, రవీంద్ర జడేజా, ధృవ్ జురెల్, జోఫ్రా అర్చర్, సందీప్ శర్మ, రవి బిష్ణోయ్, నండ్రె బర్గర్. **ఇంఫాక్ట్ ప్లేయర్:** శుభమ్ దూబే/ తుషార్ దేష్‌పాండే

**చెన్నై సూపర్ కింగ్స్ తుది జట్టు(అంచనా):** ఆయుష్ మాత్రే, సంజూ శాంసన్, రుతురాజ్ గైక్వాడ్(కెప్టెన్), డీవాల్డ్ బ్రెవిస్, శివమ్ దూబే, కార్తిక్‌శర్మ, ప్రశాంత్ వీర్, రాహుల్ చాహర్, నూర్ ఆహ్మద్, ఖలీల్ ఆహ్మద్, మాట్ హెన్రీ **ఇంఫాక్ట్ ప్లేయర్:** జేమీ ఓవర్టన్

## పోలీస్ ఫుట్‌బాల్‌లో తెలంగాణకు రెండో ఓటమి

**హైదరాబాద్, మార్చి 29(వార్త క్రీడా ప్రతినిధి):** హైదరాబాద్ అతిథ్యమిస్తున్న అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌లో తెలంగాణ పురుషుల జట్టు వరుసగా రెండో ఓటమి పొందింది. గ్రూప్-ఎఫ్‌లో పోటీపడుతున్న తెలంగాణ... రెండో మ్యాచ్‌లో 0-3 గోల్స్‌తో రాజస్థాన్ చేతిలో ఓడింది. పూర్తి సమయంలో గోల్ చేయడంలో తెలంగాణ విఫలమైంది. మరోవైపు చక్కని పాసింగ్‌లతో రాజస్థాన్... తెలంగాణ డిఫెన్స్‌ను ఛేదిస్తూ మూడు గోల్స్ సాధించింది. మరో మ్యాచ్‌లో అస్సాం రైఫిల్స్ 5-0 గోల్స్ తేడాతో చండీఘర్‌పై విజయం సాధించి గ్రూప్-ఎఫ్‌లో అగ్రస్థానంలో నిలిచింది. కాగా మహిళల గ్రూప్‌ఎలో ఎస్ఎస్‌బి గోల్స్ వర్షం కురిపించింది. ఏకంగా 16-0 గోల్స్‌తో జార్ఖండ్‌పై గెలుపొందింది. మరోమ్యాచ్‌లో సిఐఎస్ఎఫ్ ఏకైక గోల్‌తో సీఆర్‌పిఎఫ్‌పై విజయం సాధించింది. ఏప్రిల్ 5 వరకు జరగనున్న అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ మ్యాచ్‌లు.. గచ్చిబౌలీలోని జీఎంసీ స్టేడియంతో పాటు ఆర్టిలరీ గోల్కొండ, శ్రీనిధి, అజీజ్‌నగర్ గ్రౌండ్‌లో జరుగుతున్నాయి.


పోలీస్ ఫుట్‌బాల్ గ్రూప్-ఎఫ్‌లో పోటీపడుతున్న తెలంగాణ, రాజస్థాన్ జట్లు



# కిమి అంటోనెల్లి రికార్డ్ విన్

## వరుసగా రెండో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ కైవసం

**సుజుకా(జపాన్):** 19ఏళ్ల ఇటాలియన్ ఫార్ములా వన్ డ్రైవర్ కిమి అంటోనెల్లి... జపాన్ గ్రాండ్ ప్రి గెలుపొందాడు. రెండు వారాల్లో మెర్సిడెస్‌కు డ్రైవర్‌కు ఇది రెండో గ్రాండ్ ప్రి విజయం. బ్యాక్ టు బ్యాక్ విజయాలతో ప్రపంచ ఛాంపియన్ షిప్ రేసులో టాప్ పొజిషన్‌లోకి దూసుకెళ్లాడు. ఫార్ములా వన్ చరిత్రలో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన అతిపిన్న వయస్కుడిగా నిలిచాడు.

కిమి అంటోనెల్లి పోల్ పొజిషన్‌తో జపాన్ గ్రాండ్ ప్రి ఫైనల్ రేసును ప్రారంభించాడు. పేలవమైన ఆరంభంతో వెనకబడ్డాడు, రేసు మధ్యలో వచ్చిన సెప్టీ కార్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అంటోనెల్లి ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. చివరి ల్యాప్‌లలో మెక్‌లారెన్ డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి, ఫెరారీ డ్రైవర్ చార్లెస్ లెక్లెర్క్‌లను వెనక్కి నెట్టాడు. 45 సెకెన్ల స్వల్ప తేడాతో అగ్రస్థానంతో రేసు పూర్తి చేసి విజేతగా ఆవిర్భవించాడు. రెండు వారాల కిందట చైనా గ్రాండ్ ప్రి నెగ్గి సంచలనం సృష్టించిన కిమి అంటోనెల్లి... వరుసగా రెండో ఫార్ములా వన్ టైటిల్ అందుకున్నాడు. గత నాలుగేళ్లుగా జపాన్ గ్రాండ్ ప్రిలో విజయం సాధిస్తున్న రెడ్‌బుల్ డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్... 11వ స్థానం నుండి రేసు ప్రారంభించి ఎనిమిదో స్థానంలో నిలిచాడు. ఫినిషింగ్ లైన్ దాటగానే కిమి అంటోనెల్లి సంబరాల్లో మునిగిపోయాడు.

ఈ రోజు తన వేగం అద్భుతంగా ఉందని రేసు ముగిసిన తర్వాత కిమి అంటోనెల్లి సంతోషం వ్యక్తం చేశాడు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బహ్రెయిన్, సౌదీ అరేబియా గ్రాండ్ ప్రి రేసులు రద్దు చేశారు. దీంతో మే3న జరిగే మియామి గ్రాండ్ ప్రి వరకు సుదీర్ఘ విరామం లభించనుంది.

## మియామి విజేత సబలెంకా



**మియామి:** టాప్ సీడ్ సబలెంకా వరుసగా రెండో టైటిల్ అందుకుంది. మహిళల సింగిల్స్ ఫైనల్లో 6-2, 4-6, 6-3తో కోకో గాఫ్‌ను ఓడించి మియామి ఓపెన్ టైటిల్ సొంతం చేసుకుంది. ఇటీవల ఇడియన్ వెల్స్ టైటిల్ నెగ్గిన సబలెంకాకు ఇది వరుసగా రెండో టైటిల్. అలాగే వరుసగా రెండో మయామి ఓపెన్ టైటిల్‌ను గెలుచుకుంది. బెలారస్‌కు చెందిన ప్రపంచ నంబర్ వన్ సబలెంకా.. తొలి సెట్‌ను అలవోకగా గెలుపొందింది. రెండో సెట్‌లో పుంజుకున్న కోకో గాఫ్ ... సబలెంకా జోరుకు బ్రేక్ వేస్తూ సమవుజ్జీగా నిలిచింది. ఫలితం తేల్చే కీలక మూడో సెట్‌లో సబలెంకా ముందు కోకో గాఫ్ నిలవలేకపోయింది. బలమైన ఏస్‌లతో విరుచుకుపడింది. హార్డ్‌కోర్ట్ డబ్ల్యుటిఎ1000లో వరుసగా రెండు టైటిల్స్ నెగ్గిన అయిదో క్రీడాకారిణిగా, రెండో బెలారస్ భామగా నిలిచింది. ఒకే ఏడాదిలో రెండుటైటిళ్లను గెలుచుకున్న స్వియాటెక్, స్టెఫీ గ్రాఫ్, కిమ్ క్లిస్టర్స్, విక్టోరియా అజరెంకాల సరసన సబలెంకా చేరింది.

# ఈవారంలో 4 కంపెనీల లిస్టింగ్

**ముంబయి, మార్చి 29:** కొత్తవారంలో నాలుగు మెయిన్‌బోర్డు ఐపిఒలు మార్కెట్లకు వస్తున్నాయి. కేంద్ర గనుల ప్రణాళిక డిజైన్ సంస్థ సిఎంపిడిఐ ఈనెల 30వ తేదీ లిస్ట్ అవుతుంది. పవరికా లిమిటెడ్, సాయి పేరెంటరల్స్, అమీర్‌చంద్ జగదీష్ ఖుమార్‌లు ఏప్రిల్ 2వ తేదీ లిస్ట్ అవుతాయని తెలుస్తోంది. సోమవారం కోల్ ఇండియా అనుబంధ సంస్థ సిఎంపిడిఐ ఎన్ఎస్, బిఎస్ఇల్లో లిస్ట్ అవుతుంది. ఇష్యూ ధర రూ.172గానిర్ణఇంచారు. ఐపిఒనుంచి 1842 కోట్లు ఆఫర్ ఫర్ సేల్‌గా నిర్వహిస్తారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో బిడ్లు దాఖలయ్యాయి.




సంస్థాగత బయ్యర్లు 3.48 రెట్లు ఎక్కువ బిడ్లు దాఖలుచేస్తే ఇతర ఇన్వెస్టర్లు 35శాతం, రిటైల్ ఇన్వెస్టర్లు 33శాతం కోటాకు బిడ్లు వేసి సాధించారు. అలాగే పవరికా ఐపిఒ కూడా రూ.1100 కోట్లు సమీకరించేందుకు నిర్ణయించింది. తాజా ఇష్యూలో రూ.700 కోట్లు ఆఫర్ ఫర్‌సేల్ కింద రూ.400 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. ఇష్యూధర రూ.395గా నిర్ణయిస్తారు. ఈ కొనుగోళ్లు 24నుంచి 27 మధ్యలోనే పూర్తిస్థాయిలో బుక్ అయ్యాయి. సంస్థాగత బయ్యర్లు 4.74 రెట్లు ఎక్కువ బుక్‌చేసారు. ఇతర ఇన్వెస్టర్లు కేగిరీ 47శాతం, రిటైలర్లు 16శాతం చొప్పున బుక్‌చేసుకున్నారు. ఇక సాయి పేరెంటరల్స్ ఐపిఒ రూ.409 కోట్లుగా ఉంది. 285కోట్లు తాజా ఇష్యూలోను, రూ.124 కోట్లు ఆఫర్‌ఫర్‌సేల్‌గాను ఉండంది. ఇష్యూ రిటైల్‌కేటగిరీలో 12శాతం, అర్హత కలిగిన సంస్థాగత ఇన్వెస్టర్లు 1,73శాతం, ఇతరులు 2.45రెట్లు కొనుగోలుచేసారు. ఇష్యూధర రూ.392గా ఉంది. ఇక అమిర్‌చంద్ జగదీష్‌కుమార్‌కంపెనీ ఐపిఒ రూ.440 తాజా ఇష్యూగా ఉంది. రిటైల్‌కేటగిరతలో 1.44 రెట్లు క్యూఐబిలో 1.18 రెట్లు, ఇతర కేటగిరీలో 13.40 రెట్లు బిడ్లు కొనుగోళ్లు జరిగాయి. ఏరోప్లేన్ బ్రాండ్‌మీద కంపెనీ బాస్మతి బియనయం ఎగుమతులుచేస్తుంది. ఇతరబ్రాండ్లు లా టేస్ట్, ఆలిబాబా, వరల్డ్ కప్‌ఫేర్లమీద కూడాచేస్తుంది. ఇక ఇష్యూధర రూ.212గా నిర్ణయించింది.

## 1.75 లక్షల కోట్లు క్షీణించిన ఎంక్యాప్




**ముంబయి,మార్చి 29:** ఈక్విటీ మార్కెట్లలోని టాప్ పది కంపెనీల్లో ఏడు సంస్థల మార్కెట్ విలువలు రూ.1.75లక్షలకోట్లు క్షీణించాయి. శెలవులు ఎక్కువ ఉన్న చిన్నవారంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నష్టపోయింది. సంస్థ మార్కెట్ విలువలు రూ.89,720.3కోట్లు క్షీణించి రూ.18,24,515.62 కోట్లుగా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి విలువలు రూ.37,248.59 కోట్లు క్షీణించి రూ.11,64,018.69 కోట్లుగా ఉన్నాయి. ఎస్‌బిఐ 35,399.42కోట్లు క్షీణించి 9,41,569.15 కోట్లుగా ఉంది.ఇక ఐసిఐసిఐబ్యాంకు ఎంక్యాప్ రూ.8,121.76 కోట్లు ఆవిరి అయి రూ.8,83,551.30 కోట్లకు చేరింది. భారతి ఎయిర్‌టెల్ రూ.2480.42 కోట్లు దిగజారి రూ.10,50,413.33 కోట్లుగా ఉంది. హిందూస్థాన్ యూనిలీవర్ ఎంక్యాప్ రూ.2091.13కోట్లు తగ్గి 4,87,540.19 కోట్లుగా ఉంది. టిసిఎస్ కూడా 271.35 కోట్లు పతనం అయి రూ.8,64,668.65 కోట్లుగా ఉంది. ఇక ఎల్‌అండ్ విలువలు మాత్రం రూ.18,051.68 కోట్లుపెరిగి రూ.4,90,536.19 కోట్లకు చేరింది.బజాజ్‌ఫైనాన్స్ ఎంక్యాప్ కూడా 8680.36 కోట్లుపెరిగి రూ.5,25,395.48 కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ రూ.6245.3 కోట్లు పెరిగి రూ.5,15,034.67 కోట్లకు పెరిగింది. వరుసక్రమంలో రిలయన్స్ నంబర్‌వన్‌గా నిలిస్తే తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ, ఐసిఐసిఐబ్యాంకు, టిసిఎస్, బజాజ్‌ఫైనాన్స్, ఇన్ఫోసిస్; ఎల్‌అండ్‌టి, హిందూస్థాన్‌యూనిలీవర్‌లు వరుసగా పది ర్యాంకులు సాధించాయి.

# రూపాయి కట్టడికి ఆర్బీఐ ఎన్వోపీ పరిమితి

**ముంబయి, మార్చి 29:** భారత కరెన్సీ రూపాయ్ణి విలువ అంతర్జాతీయ మార్కెట్లో వరుసగా పడిపోతుండటంతో రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగింది. రూపాయి పతనం కట్టడికి, మార్కెట్లో గందరగోళాన్ని తగ్గించేందుకు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం రూపాయి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో దేశంలోని అన్ని బ్యాంకులు తమ వద్ద ఉండే విదేశీ కరెన్సీ నిల్వలపై పరిమితిని పాటించాలి. ప్రతి రోజూ వ్యాపార సమయం ముగిసే సమయానికి భారత రూపాయికి వ్యతిరేకంగా బ్యాంకులు ఉంచుకునే నెట్ ఓపెన్ పొజిషన్ 100 మిలియన్ డాలర్లకు మించకూడదు. ఈ నిబంధనను ఏప్రిల్ 10వ తేదీలోగా అన్ని బ్యాంకులు అమలు చేయాలని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు ఎన్వోపీ పరిధి బిలియన్ డాలర్లుగా ఉంది. గత కొద్ది రోజులుగా రూపాయి విలువ వరుసగా రికార్డు స్థాయి కనిష్టాలకు పడిపోతోంది. ఫిబ్రవరి చివరలో మొదలైన పశ్చిమ ఆసియా యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ (ముడి చమురు) ధరలు భారీగా పెరిగాయి. దీని ప్రభావం నేరుగా రూపాయిపై పడింది.

పెట్టుబడుల ఉపసంహరణ. విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ల నుంచి తమ డబ్బును వేగంగా వెనక్కి తీసుకుంటున్నారు. దీనివల్ల డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి బలహీనపడింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూపాయి విలువ దాదాపు 10 శాతం కంటే ఎక్కువ పడిపోయింది. 2011-12 తర్వాత రూపాయికి ఇది అత్యంత దారుణమైన ఏడాదిగా నిలిచింది. శుక్రవారం నాటికి డాలర్ విలువ రూ. 94.84 వద్ద ఆల్‌టైమ్ రికార్డు కనిష్టానికి చేరింది. త్వరలోనే ఇది రూ. 95 మార్కును దాటే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బ్యాంకులు సాధారణంగా తమ లాభాల కోసం డాలర్లను కొని ఉంచుకుంటాయి. ఇలా బ్యాంకులు పెద్ద ఎత్తున డాలర్లను




హోల్డ్ చేయడం వల్ల మార్కెట్లో రూపాయి విలువ ఒక్కసారిగా పడిపోయే ప్రమాదం ఉంది. ఆర్బీఐ పెట్టిన 100 మిలియన్ డాలర్ల పరిమితి వల్ల బ్యాంకులు ఇష్టానుసారంగా డాలర్లను నిల్వ ఉంచలేవు. దీనివల్ల మార్కెట్లో డాలర్ల లభ్యత పెరిగి రూపాయి విలువ పడిపోకుండా అడ్డుకట్ట వేయవచ్చు.

రూపాయి విలువలో వచ్చే అనవసరపు హెచ్చుతగ్గులను నియంత్రించడానికి ఇది ఒక బ్రేక్ లాగా పనిచేస్తుంది. గతంలో బ్యాంకులు తమ మూలధనంలో 25 శాతం వరకు ఇలాంటి పొజిషన్లు ఉంచుకునే వీలుండేది కానీ ఇప్పుడు ఆర్‌బీఐ నేరుగా ఒకపరిమితిని విధించడం ద్వారా పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. రూపాయి పతనాన్ని అడ్డుకోవడానికి కేంద్ర బ్యాంకు చేస్తున్న ఈ ప్రయత్నం ఎంతవరకు సఫలమవుతుందో వేచి చూడాలి.

# వచ్చేనెలలో 14రోజులు బ్యాంకులకు సెలవులు




**ముంబయి, మార్చి 29:** ప్రతి నెల మాదిరిగానే ఏప్రిల్ నెలలో కూడా బ్యాంకు సెలవులు ఎక్కువ ఉన్నాయి. ఆర్‌బిఐ కేలండర్ ప్రకారం చూస్తే ఏప్రిల్‌లో బ్యాంకులు మొత్తం 14 రోజుల పాటు మూతపడతాయి. వీటిలో 2 శనివారాలు, 4 ఆదివారాలు సహజంగానే సెలవులు. ఖాతాదారులు తమ బ్యాంకింగ్ సంబంధిత కార్యకలాపాలు, ప్రయాణాలు, వ్యక్తిగత లావాదేవీల పనుల గురించి ముందుగానే ఏప్రిల్ 2026 బ్యాంకు సెలవుల జాబితా తెలుసుకోవడం ముఖ్యం.

ఏప్రిల్ నెలలో ప్రాంతీయ పండుగలు, ప్రభుత్వ సెలవులు, వారాంతాలు వంటి సెలవులున్నాయి. నెట్ బ్యాంకింగ్, యూపీఐ, మొబైల్ బ్యాంకింగ్ వంటి ఆన్‌లైన్ సేవలు సాధారణంగా పనిచేస్తాయి. ఏప్రిల్ 1 ఆర్థిక సంవత్సర ముగింపు కారణంగా దేశంలోని దాదాపు అన్ని బ్యాంకులకు సెలవు. రెండోతేదీ మోండీథర్స్ డే సందర్భంగా కొచ్చి, తిరువనంతపురంలోని బ్యాంకులకు సెలవు. మూడో తేదీ గుడ్ ఫ్రైడే సందర్భంగా అగర్తలా, చండీగఢ్, గౌహతి, జైపూర్, జమ్మూ, శ్రీనగర్ మినహా అన్ని రాష్ట్రాలలోని బ్యాంకులకు సెలవు. 11, 12 తేదీలో శని ఆదివారాలు సెలవులు. 14వ తేదీ బి.ఆర్. అంబేద్కర్ జయంతి, తమిళ నూతన సంవత్సరం, బైసాఖీ వంటి పండుగల సందర్భంగా ఐజ్వాల్, భోపాల్, చండీగఢ్, ఇటానగర్, కోహిమా, న్యూఢిల్లీ, రాయ్‌పూర్, షిల్లాంగ్, సిమ్లా మినహా అన్ని రాష్ట్రాలలోని బ్యాంకులకు సెలవు. 15వ తేదీ బెంగాలీ నూతన సంవత్సర దినంతోపాటు అగర్తల, గౌహతి, ఇటానగర్, కొచ్చి, కోల్‌కతా, సిమ్లా, తిరువనంతపురంలలో బ్యాంకులకు సెలవు.

16వ తేదీ బోహాగ్ బిహు సందర్భంగా గువాహతిలో బ్యాంకులకు సెలవు. 19వ తేదీ ఆదివారం ఆ తర్వాత 20వ తేదీ బసవ జయంతి, అక్షయ తృతీయ సందర్భంగా బెంగళూరు లోని బ్యాంకులకు సెలవు. 21వ తేదీ గరియా పూజ సందర్భంగా అగర్తలా బ్యాంకులకు సెలవు. 25,26 తేదీలు చివరి శని ఆదివారాలు కావడంతో బ్యాంకులకు సెలవులుంటాయి.

బ్యాంక్‌లకు ఏప్రిల్ నెలలో దాదాపు సగం రోజులు సెలవులు ఉండడంతో పెద్ద ఎత్తున వ్యాపారం చేసే వ్యాపారులు, ఇతరులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

### మార్కెట్ల నుంచి రూ.1.14 లక్షలకోట్లు

# ఎఫ్‌పిఐల విత్‌డ్రా




**ముంబయి, మార్చి 29:** విదేశీ ఇన్వెస్టర్లు ఈనెలలో ఇప్పటివరకూ మార్కెట్లనుంచి రూ.1.14 లక్షలకోట్లు విత్‌డ్రా చేసారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు మరింతగా పెరుగుతుండటం, డాలరుతోరూపాయి క్షీణించడం వంటివి పెట్టుబడులు విత్‌డ్రాపై ప్రభావంచూపించాయి. గతంలో రూ.94,017 కోట్లు విత్‌డ్రా అయిన సందర్భాలున్నాయి. 2024 అక్టోబరులో మాత్రమే భారీ ఎత్తున పెట్టుబడులు విత్ డ్రా అయ్యాయి. మళ్లీ 2026 మార్చినెలలోనే భారీస్థాయిలో ఈక్విటీలనుంచి ఎఫ్ఐఐలు విత్‌డ్రా చేసారు. మొత్తం విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఇప్పటివరకూ 1.27 లక్షలకోట్లు విత్‌డ్రా చేసినట్లు తేలింది. మార్చినెల మొత్తంగా కూడా విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకే ప్రాధాన్యం ఇచ్చారు. రూ.1,13,380 కోట్లు క్యాష్ మార్కెట్‌నుంచి విత్‌డ్రా అయ్యాయి. ఫిబ్రవరిలో అయితే ఎఫ్‌పిఐలు రూ.22,615కోట్లు పెట్టుబడులుపెట్టారు. గడచిన 17 నెలల్లో ఎన్నడూలేనంతగా గరిష్ట స్థాయిలో ఫిబ్రవరి పెట్టుబడులున్నా మార్చినెలలో మళ్లీ భారీ స్థాయిలో పెట్టుబడులు వెనక్కితీసుకున్నారు. జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ మాట్లాడుతూ పశ్చిమాసియా ఉద్రిక్తతలు, రూపాయీ క్షీణత, గల్ఫ్ ప్రాంతం నుంచి భారత్‌కు వచ్చే జమలు తగ్గడం వంటి ఆందోళనలే పెట్టుబడులు వెనక్కిపోయాయని చెప్పారు. వీటికితోడు ముడి చమురు దరలుపెరగడంతో భారత్ ఆర్థికవృద్ధి, కార్పొరేట్ రాబడులు వంటివి కూడా ఎఫ్‌పిఐలు విత్‌డ్రాకు దోహదంచేసాయన్నారు. అమెరికా బాండ్ల రాబడులు పెరగడం కూడా ప్రపంచ వ్యాప్తంగా నగదు లభ్యత మరింత క్లిష్టం అయింది. అయితే ఇతర వర్ధమాన దేశాల మార్కెట్లతో పోలిస్తే భారత్‌మార్కెట్ల తీరు మెరుగ్గానే ఉందని ఇన్వెస్ట్‌మెంట్ సలహా సంస్థలు చెపుతున్నాయి. ఇతర మార్కెట్లలోకూడా ఎఫ్‌పిఐలు అమ్మకాలకే మొగ్గుచూపించారు. తైవాన్, దక్షిణ కొరియా మార్కెట్లలో కూడా ఇదే తీరు కనిపించడం వెనుక యుద్ధవాతావరణమేనని తెలుస్తోంది.

## కెపిఎంజిలో వర్క్‌ఫోర్స్ తగ్గింపు




**మంబయి, మార్చి 29:** కన్సల్టెన్సీ సంస్థ కెపిఎంజి బ్రిటన్ విభాగం భారీ స్థాయిలో వర్క్‌ఫోర్స్ తగ్గించుకునేందుకు నిర్ణయించింది. ఆడిట్ డివిజన్‌లోనే ఎక్కువమందిపై వేటువేస్తోంది. సుమారు 600 మంది ఉద్యోగులకు ఇప్పటికే వర్తమానం పంపించిందని అంచనా. మరికొంతమందితో అంతర్గత సంప్రదింపులు కూడా కొనసాగిస్తోంది. తర్జనబర్జనల తర్వాత 440 మంది ఉద్యోగులు సంస్థను వీడే అవకాశం ఉంది. సంస్థల పరిధిలోని నాలుగు కీలక వాణిజ్యయూనిట్లలో బ్రిటన్ ఒకటిగా కొనసాగుతోంది. ఎక్కువగా అసిస్టెంట్‌మేనేజర్లు వృత్తిపరమైన అకౌంటింగ్ అర్హతలున్నవారికి ఎక్కువ ఉద్వాసన చెపుతోంది, మొత్తంగా లే ఆఫ్‌లు ఆరు శాతం వరకూ ఉంటుందని అంచనా.ప్రస్తుతం 7100మంది ఉద్యోగులు పనిచేస్తున్న కెపిఎంజి టెక్నాలజీ అప్‌డేషన్ భాగంగానే లే ఆఫ్‌లు తప్పడంలేదని చెపుతోంది. ప్రస్తుత మార్కెట్‌పరిస్థితుల్లో తరచూ కంపెనీలను వీడి వెళుతున్నవారు, కంపెనీలు మారుతున్నవారు తక్కువగానే ఉన్నారని అయితే ఎఐ, ఇతర టెక్ అప్‌డేట్‌లు కూడా అవసరం అవుతున్నందున యాంత్రీకరణ దిశగా నడుస్తున్నప్పటికీ ఆడిట్ విభాగంలోనే ఈ కోతలు ఎక్కువ ఉంటున్నట్లు తెలుస్తోంది.ఈ లేఆఫ్‌లు ఒక్క కెపిఎంజికే పరిమితం కాలేదు. మెకిన్‌సే కూడా 10శాతం వర్క్‌ఫోర్స్‌ను వచ్చే రెండేళ్లలో తగ్గించాలని నిర్ణయించింది.ఎఐ అమలుతో ప్రైస్ వాటర్‌హౌస్ కూపర్స్ కూడా వర్క్‌ఫోర్స్ తగ్గింపువైపు చూస్తోంది. కొత్తటూల్స్‌పై అవగాహన పెంచుకోవాలని కంపెనీ హెచ్చరించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot No. B-11, B-12, Industrial Estate, Anantapur.-515004. Phone:9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No.70088/97. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.No. HSD/337/18-20 Air Surcharge: Delhi: 40 Ps.